



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 18 నవంబర్ 2025

పేజీలు - 08


# గ్రీన్‌ఫీల్డ్ హైవేలో

**అధికారులే సూత్రదారులు.. పాత్రదారులు...!**

# భారీ అక్రమాలు



2 పేజీలో

- నష్టపరిహారం పంపిణీలో పెద్ద ఎత్తున అవినీతి..
- తప్పుడు నివేదికలతో రూ.కోట్లు ప్రభుత్వ సొమ్ము స్వాహా
- అధికారులు - అక్రమార్కులు కుమ్మక్కు ముందే కమీషన్లు మాట్లాడుకుని నివేదికలు తయారీ
- పోరుమామిళ్ళ మండలంలో యదేశ్ఛగా సాగుతున్న లూటీ
- పట్టించుకోని జిల్లా యంత్రాంగం

పోరుమామిళ్ళ - మేజర్‌న్యూస్

బెంగళూరు-విజయవాడకు ఎన్‌హెచ్ 544/జి గ్రీన్‌ఫీల్డ్ హైవే ఆరు లైన్ల రోడ్డు విస్తరణ, నిర్మాణ పనుల్లో భారీ అవినీతి చోటు చేసుకుంది. తప్పుడు నివేదికలతో కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును నష్టపరిహారం పేరుతో యదేశ్ఛగా దోచుకుంటున్నారు. అధికారులు కూడా అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారు. ముందే కమీషన్లు దండుకుంటూ ఫిఫ్టీ-ఫిఫ్టీ అన్నట్లు తమ చేతివాటం చూపుతున్నారు. అవినీతిపరులు కోట్లు దోచుకునేందుకు రాజమార్గాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కడప జిల్లా పరిధిలో జరిగే నిర్మాణ పనుల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నా పట్టించుకునే నాధుడే లేడు. ఉన్నది లేనట్లు.. లేనిది ఉన్నట్లు చూపుతూ హైవే నష్టపరిహారం పొందుతూ కోట్లు వెనకేసుకుంటున్నారు. ప్రధానంగా పోరుమామిళ్ళ మండలంలో ఈ వ్యవహారం బహిరంగంగానే సాగుతోంది. ఇప్పటికే కొంత మంది దళారుల అవతారమెత్తి పబ్బం గడుపుంటున్నారు.



## 19న సీఎం చంద్రబాబు

# జిల్లాకు రాక!

**రైతులకు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులు విడుదల**

**ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డితో కలసి స్థల పరిశీలన చేసిన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్**

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లాలోని కమలాపురం నియోజక వర్గంలో పర్యటించనున్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం లబ్ది మొత్తాన్ని రైతులకు పంపిణీ చేసి రచ్చబండ కార్యక్రమంలో మిగతా 2పేజీలో



## అధ్వానంగా బ్రహ్మం

# సాగర్ కట్ట

**ప్రమాదానికి గురవుతున్న వాహనాలు**

**సాగర్ కట్టపై ఒక ఆటో తిరగబడి 6 మంది తీవ్ర గాయాలు**



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: పర్యాటకానికి ప్రాధాన్యమిచ్చే ప్రభుత్వాలు బ్రహ్మంసాగర్ వైపు కన్నెత్తి చూసినట్టు కనిపించడం లేదు. నిత్యం వందలాదిమంది భక్తులు వాహనాలలో బ్రహ్మంసాగర్ అందాలను ..మిగతా 2పేజీలో

## పుష్పగిరిలో వైభవంగా..

# పంచగంగా హారతి

**దక్షిణ కాశీగా పేరుగాంచిన పుష్పగిరిలో స్వామివారి దర్శనానికి రద్దీ**

**బ్రాహ్మణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హారతి**

వల్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో దక్షిణ కాశీగా ఖ్యాతిగాంచిన పుష్పగిరిలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివార్లను దర్శించుకున్నారు, పుష్పగిరి ఈ పవిత్ర క్షేత్రంలో తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీ కనిపించింది, కార్తీక మాసం ముగింపు సందర్భంగా స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది, ఈ సందర్భంగా పుష్పగిరిలో ప్రవహిస్తున్న ..మిగతా 2పేజీలో



## కడపలో రాష్ట్రస్థాయి

# ఇస్తేమా



**జనవరి 23,24, 25న నిర్వహణ**

**త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయండి**

**నమాజ్ ఇస్తేమా కమిటీ కార్యవర్గ సమావేశంలో ఆదేశించిన రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎండి ఫరూక్**

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: వచ్చే ఏడాది జనవరి 23,24,25 తేదీల్లో కడప జిల్లాలో రాష్ట్రస్థాయి ఇస్తేమా కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎం.డి ఫరూక్ 2లో

## సీఎం జిల్లా పర్యటనను

# విజయవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



వార్త 2వ పేజీలో

## 19న సీఎం చంద్రబాబు జిల్లా పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొనేందుకు సీఎం జిల్లాకు వస్తున్నట్లు జిల్లా యంత్రాంగానికి సమాచారం అందింది. అందులో భాగంగా స్థల ఎంపికకు సంబంధించి పెండ్లిమర్రి, వీరపునాయుని పల్లె మండలాలను సోమవారం కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పరిశీలించారు. జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి.. రైతుల పంట పొలాలను, ఎరువులు, పురుగు మందుల విక్రయ కేంద్రాలను పరిశీలించనుండడంతో... సంబంధిత ప్రాంతాల ఎంపిక కోసం పెండ్లిమర్రి, వీరపునాయుని పల్లె మండలాలతో కలెక్టర్ చర్చించారు. ముందుగా రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కోసం పెండ్లిమర్రి మండల పరిధిలోని చిన్నదాసరిపల్లె పంట పొలాలు, వెల్లటూరు లోని మానస ఫర్టిలైజర్, సీడ్స్, ఫెస్టిసైడ్ సెంటర్‌ను, హెలిప్యాడ్ ఏర్పాటుకు వెల్లటూరు లోని పీఎం జడ్పీ హైస్కూల్ ప్రాంగణాలను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా రైతులతో ముఖాముఖి నిర్వహించే రచ్చబండ కార్యక్రమం నిర్వహణ కోసం.. పెండ్లిమర్రి మండల కేంద్రంలో ఒక ప్రదేశాన్ని, చిన్న దాసరిపల్లిలో మరో ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముఖ్యమంత్రి హాజరయ్యే కార్యక్రమాలకు.. పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వారితోపాటు అధిక సంఖ్య లో రైతులు వచ్చే అవకాశం ఉండడంతో.. ఆయా ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ, సీఎంవో భద్రతా అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్న.. సీఎంఓ భద్రతాధికారి కృష్ణారావు, కడప, జమ్మలమడుగు,బద్వేలు,పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్ర మోహన్, చిన్నయ్య, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్, ఉద్యాన శాఖ జిల్లా అధికారి సతీష్ కుమార్, డ్వామా, డీఆర్డీఏ, మెప్మా పీడీలు ఆదిశేషారెడ్డి, రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్ తదితర జిల్లా అధికారులు పాల్గొనగా, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహా రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## రేషనలైజేషన్ పూర్తి చేయండి

**ప్రత్యేక సమగ్ర సవరణ 2026-పొలిటికల్ పార్టీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** జిల్లాలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఈఆర్ఓలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డ్ రూమ్ హాల్‌లో జరిగిన ప్రత్యేక సమగ్ర సవరణ 2026-పొలిటికల్ పార్టీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితిసింగ్‌తో కలసి ఈఆర్ఓలు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియలో ప్రతిపాదించిన కేంద్రాలను స్వయంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం ధృవీకరించి ప్రతిపాదనలు సమర్పించాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓలను ఆదేశించారు. సదరు ప్రతిపాదనలను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పునఃపరిశీలన అనంతరం ఎన్నికల కమిషన్‌కు నివేదిక పంపిస్తామన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి ఈఆర్ఓ, ఎఈఆర్ఓ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో 1963 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, కొత్తగా 158 పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు అందాయని తెలిపారు. రేషనలైజేషన్ తర్వాత జిల్లాలో మొత్తం 2121 పోలింగ్ కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఇందులో పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పు కోసం 11, పోలింగ్ కేంద్రాల స్థానాల మార్పుకు 19 ప్రతిపాదనలు ఇందులో ఉన్నాయన్నారు.కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సమయంలో ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు కేంద్రాల్లో ఉండకుండా, అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల జాబితాలో నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలను ఎన్నికల నిబంధనల మేరకు జాగ్రత్తగా చేపట్టాలని ఆయన ఆదేశించారు. వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు ఈ సందర్భంగా నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, ఈఆర్ఓలు జాన్ ఇర్విన్, చెన్నయ్య, సాయి శ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు హరుణ్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ గౌస్ పీర్, బిజెపి నాయకులు, జీఎస్పీ నాయకులు విశ్వనాథ్, లక్ష్మణరావు, బీఎస్పీ నాయకులు గుర్రప్ప, సిపిఐ (ఎం)నాయకులు చంద్రశేఖర్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు శ్రీనివాసులు, సిపిఐ నాయకులు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ హైవేలో.. భారీ అక్రమాలు

**పోరుమామిళ్ళ - మేజర్‌న్యూస్ :** బెంగళూరు-విజయవాడ మధ్య ఎన్‌హెచ్ 544/జి గ్రీన్ ఫీల్డ్ హైవే ఆరు లైన్ల రోడ్డు విస్తరణ పనులు జరుగుతుంది. కడప జిల్లాలోని పలు మండలాల ద్వారా ఈ రహదారి వెళ్తోంది. భూసేకరణ పనులు పూర్తయిన చోట నిర్మాణ పనులు ప్రారంభం కాగా మిగిలిన ప్రాంతాల్లో భూసేకరణ పనులు జరుగుతున్నాయి. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం పంపిణీ జరుగుతోంది. దీన్ని అవకాశంగా చేసుకుని పోరుమామిళ్ళ మండలంలో కొంతమంది భారీ అక్రమాలకు పాల్పడుతున్నారు. మండలం గుండా వెళ్ళే ఈ పనులను అడ్డుపెట్టుకుని కోట్లు దండుకుంటున్నారు. స్వయంగా అధికారులే కొంతమంది స్థానిక లబ్ధిదారులను ముందుంచి తప్పుడు నివేదికలతో కథ నడిపిస్తున్నారు. ప్రధానంగా మండలంలోని పేరమ్మగారి పల్లె, బొప్పాపురం, చెన్నారెడ్డిపేట, కొండుగారి పల్లె, రాజా సాహెబ్ పేట, సిద్దవరం, చిన్నాయపల్లె, టేకురుపేట గ్రామాలకు చెందిన రైతులు ఈ రోడ్డు విస్తరణలో భూములను కోల్పోయారు. వారికి ప్రభుత్వం నిర్ణయించిన మేరకు నష్టపరిహారం అందచేసింది. అయితే మండలంలోని పులివీడు గ్రామపంచాయతీ పరిధి చెన్నారెడ్డి గ్రామ పొలము సర్వేనెంబర్ 37లో మూడు ఎకరాల భూమి రోడ్డుకు పోయినది. కానీ ఈ సర్వే నెంబర్‌లో బావి ఉంది. రోడ్డు విస్తరణలో బావి పోకపోయినను పోయినట్లు కొంతమంది అవినీతి ఆర్డబ్ల్యూఎస్, రెవెన్యూ అధికారులు తప్పుడు నివేదిక ఇచ్చి దాదాపు రూ. 42 లక్షలు అదే గ్రామానికి చెందిన సిద్దు గురిగిరెడ్డి కి నష్టపరిహారం కింద ఇప్పిచ్చినట్లు సమాచారం. ఇందులో అధికారులకు అందాల్సిన వాటా చేరిపోయింది. అదేవిధంగా చెన్నారెడ్డిపేట గ్రామ పొలంలో కొత్త సర్వే నెంబర్ 73ను ఆన్‌లైన్‌లో పొందుపరిచి అందులో టేకు, మామిడి వంటి వాణిజ్య పంటలకు సంబంధించిన చెట్లు రోడ్డు విస్తరణలో పోయినట్లు రెవిన్యూ అధికారులు తప్పుడు నివేదికలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఫలితంగా అదే గ్రామానికి చెందిన నర్సింహారెడ్డికి రూ.34 లక్షలు నష్టపరిహారం కింద అధికారులు అందజేసినట్లు సమాచారం. ఇదే తరహాలో పొలాల్లో చెట్లు పోకపోయినను పోయినట్లు రెవెన్యూ అధికారులు రైతులతో.. స్థానిక లబ్ధిదారులతో నష్టపరిహారం కింద వచ్చే డబ్బును మీకు సగం మాకు సగం అన్నట్లుగా మాట్లాడుకుని తప్పుడు నివేదికలు ఇచ్చి కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని దోచుకున్నట్లు తెలుస్తోంది. ఇవి కేవలం ఉదాహరణలు మాత్రమే. ఇలా చెప్పుకుంటూపోతే మండలంలో భారీగానే అక్రమాలు జరిగినట్లు అధికార వర్గాల్లోనే జోరుగా చర్చ జరుగుతోంది. కాగా, ఈ క్రమంలో చెన్నారెడ్డిపేట గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పోరుమామిళ్ల మండల రెవెన్యూ , ఆర్డీవో, మరియు కలెక్టర్ కార్యాలయంలో చక్రం తిప్పుతూ కొద్ది కాలంలోనే దాదాపు రూ.8 కోట్లకుపైగా వెనకేసుకున్నట్లు సమాచారం. మండలంలో బహిరంగంగా సాగుతున్న ఈ అవినీతి భాగోతంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి దృష్టి సారించాలని, నిజమైన లబ్ధిదారులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## డాక్టర్‌కు అభినందన సన్మానం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(అవోపా), వాసవి బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో వేంపల్లె పట్టణంలో గత 47 సంవత్సరాలుగా వైద్యమందించి 48వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన ప్రముఖ వైద్యుడు డా.ఎస్ఎఫ్ బాషాను ఘనంగా సన్మానించారు. అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి వెంకట సునీల్ కుమార్, వాసవి బ్లడ్ బ్యాంక్ అధ్యక్షుడు పుల్లగూర అరవింద్ మాట్లాడుతూ 47 సంవత్సరాలుగా అలుపెరగని వైద్యులుగా నిలిచి ప్రజలకు వైద్య సేవలు అందించారన్నారు. ఎంబిబిఎస్ డాక్టర్ అయినా కూడా తన సొంత గ్రామంలో ప్రజలకు వైద్య సేవలు అందించాలానే సంకల్పంతో హాస్పిటల్ నిర్మించి ఇప్పటికీ వైద్య సేవలు అందిస్తూ వైద్యో నారాయణో హరిః అనే నినాదాన్ని నిలిపారని కొనియాడారు. రాజకీయా ల్లో వేంపల్లె మండల మాజీ జడ్పీటీసీగా తన పాత్ర పోషించారన్నారు.

## అధ్వానంగా బ్రహ్మం సాగర్ కట్ట

(మొదటి పేజీ తరువాయి)

చూసేందుకు వస్తూ ఉంటారు. సాగర్ కట్ట మోకాలిలోతు గుంతలతో దర్శనమిస్తున్నాయి. కట్ట పైకి వచ్చిన వాహనాలురోడ్డు బాగాలేక ప్రమాదానికి గురవుతున్నాయి. సోమవారం సాగర్ కట్టపై ఒక ఆటో తిరగబడి 6 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. ఆటో బ్రహ్మం సాగర్‌లో పడిపోయి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగేది. నాగలకుంట గ్రామానికి చెందిన భక్తులు రెండు ఆటోల్లో బ్రహ్మ సాగర్‌కు వచ్చారు. సోనియా గాంధీ బ్రహ్మం సాగర్ ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంలో కట్టపై రోడ్డుకు ఇరువైపులా రేలింగ్ నిర్మించారు. ప్రస్తుతం రోడ్డు గుంతలమయమైంది. రైలింగ్ తుప్పు పట్టి పాడైపోయాయి. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే వాహనాలు వందల అడుగుల లోతులో అటు సాగర్‌లో పడిపోయే అవకాశాలు లేకపోలేదు. బ్రహ్మంగారిమఠంపై ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా కలెక్టర్ గారు ఈ సమస్యపై దృష్టి పెట్టాలని వాహనదారులు భక్తులు కోరుతున్నారు.

## పుష్పగిరిలో వైభంగా పంచగంగా హారతి

(మొదటి పేజీ తరువాయి)



నది ఒడ్డున బ్రాహ్మణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంచగంగా హారతి ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జాకట బాలకృష్ణ, ఆవుల బసిరెడ్డి, సమర సత ఫౌండేషన్ జిల్లా ఇన్‌చార్జ్ రమణ, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు, పంచగంగా హారతి సమయంలో వెలిగిన దీపాలతో పుష్పగిరి పరిసరాలు ఆధ్యాత్మిక కాంతులేనిలా అలంకరించబడ్డాయి, భక్తుల రద్దీ కారణంగా ఆలయ ప్రాంతంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి దేవస్థాన అధికారులు సేవలు అందించారు, జిల్లా నలుమూలల నుంచి పుష్పగిరికి వచ్చిన భక్తులు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వల్లూరు ఎస్సై పెద్ద ఓబన్న పోలీస్ సిబ్బందితో కలిసి గట్టి బందోబస్తు నిర్వహించారు.

## సీఎం జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమా వేశపు మందిరంలో.. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు,డిఆర్వో విశ్వేశ్వర నాయుడు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నవంబర్ 19 న పిఎం కిసాన్ పథకం- అన్నదాత సుఖీభవ రెండవ విడత లో భాగంగా రైతుల ఖాతాలలో నగదు జమ చేయనున్నాయి.. ఈ కార్యక్రమం నకు సంబంధించి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు వైఎస్ఆర్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలం లో పాల్గొన నున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో...మొదట రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ కడప విమానాశ్రయం నకు చేరుకొని హెలికాప్టర్ ద్వారా పెండ్లి మర్రి కి చేరుకొని తదుపరి ముఖ్య మంత్రి గ్రోమోరు ఎరువుల దుకాణ%శీ% లో రైతులతో ముఖాముఖి, అనంతరం రచ్చ బండ వద్ద గౌ.దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి ప్రసంగం ను వర్చువల్ విధానంలో రైతులతో కలిసి పాల్గొన్న అనంతరం రైతులతో ముఖాముఖి లో పాల్గొన నున్నారు.

### పటిష్టభద్రత కల్పించండి..

రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలనన్నారు. ముఖ్యమంత్రి పర్యటన లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.. రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు జిల్లా పర్యటన లో భాగంగా విధులుకేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా,పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు, ఫైర్,ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటు లో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. హెలిప్యాడ్ వద్ద,రచ్చబండ వద్ద ఇంటర్నెట్ సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని డిపిఓను ఆదేశించారు.సుందరీకరణ పనులు మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్,అర్జీల స్వీకరణ లకు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

### పటిష్ఠ బ్యారీకేడింగ్ వ్యవస్థను ఏర్పాటు...

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లులో భాగంగా పటిష్ఠ బ్యారీకేడింగ్ వ్యవస్థను ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో సిఎంఓ భద్రతాధికారి కృష్ణారావు, డ్వామా, డిఆర్‌డిఏ, మెప్మా పీడీలు ఆదిశేషారెడ్డి, రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్, కడప,జమ్మలమడుగు, బద్వేలు,పులివెందుల ఆర్డీఓలు జాన్ ఎర్విన్, సాయి శ్రీ, చంద్ర మోహన్,చిన్నయ్య, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, జెడ్పీ సీఈఓ ఓబులమ్మ, పోలీసు, ఫైర్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ భాషాభివృద్ధికి మునీమ్ సేవలు అమోఘం



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** ఉర్దూ భాష మరియు విద్యారంగానికి చేసిన విశేష సేవలను గుర్తిస్తూ చింతకొమ్మదిన్నె మండలం మూలవంక ఉర్దూ హైస్కూల్ ఉపాధ్యాయుడు మహమ్మద్ మునీమ్ రాష్ట్ర స్థాయి జీవన సాఫల్య పురస్కారం అందుకున్న సందర్భంగా అంజుమన్ తరక్కీ-ఏ-ఉర్దూ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కడపలో అభినందన సభ జరిగింది. రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ మహబూబ్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడారు. గత 25 ఏళ్లుగా ఉర్దూ భాష అభివృద్ధికి, విద్యారంగానికి మహమ్మద్ మునీమ్ చేసిన సేవలు అపారమని వారు కొనియాడారు. అదే సేవల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉర్దూ అకాడమీ ప్రతి సంవత్సరం అందించే ఈ ప్రతిష్ఠాత్మక జీవన సాఫల్య పురస్కారం ఆయనకు వరించినదని పేర్కొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమీర్ బాబు జిలాని, భాష నజీర్ అహ్మద్, హిదాయతుల్లా, జిల్లా శాఖ అధ్యక్షుడు సత్తార్ ఫైవ్ జీ తదితరులు పాల్గొని అవార్డు గ్రహీత మహమ్మద్ మునిం ను ఘనంగా సన్మానించారు.

## మైనర్ బాలిక కిడ్నాప్ పోక్సో కేసులో వ్యక్తి అరెస్ట్

### రూరల్ సీఐ వెంకటరమణ



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మైనర్ బాలిక కిడ్నాప్ చేసిన ఘటనలో షేక్ ఇమ్రాన్ అనే యువకుడిని అరెస్ట్ చేసినట్టు రూరల్ సీఐ వెంకటరమణ తెలిపారు. సోమవారం స్థానిక రూరల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పట్టణంలోని భాకరాపురం వీధిలో నివసించే షేక్ బాబ్జాన్ కుమారుడు షేక్ ఇమ్రాన్ అనే వ్యక్తి లింగాల మండలం గునకనపల్లెకు గ్రామానికి చెందిన మైనర్ బాలిక పులివెందుల గుంతబజార్‌లోని వివేకానంద స్కూల్లో చదువుతోందన్నారు. ఇమ్రాన్ ఆ బాలికను ప్రేమించమని వెంటపడుతూ ఉండేవాడిని ఆ బాలిక ఎంత తిరస్కరించిన వినకపోవడంతో బాలిక తన తండ్రి సుధాకర్‌కు చెప్పగా బాలిక జోలికి రావద్దని ఇమ్రాన్‌ను మందలించాడని, అది మనసులో పెట్టుకుని నవంబర్ 7వ తేదీన బలెరో కార్ ఏపీ 02 బిపి 02 25నెంబరు గల కారును బాడుగకు తీసుకుని పులివెందుల నుండి గుణకనపల్లె గ్రామానికి వెళ్లి ఇంటిలో ఎవరు లేని సమయం చూసి బలవంతంగా మైనర్ బాలికను కారులో ఎక్కించుకొని అనంతపూర్‌కు తీసుకెళ్లి అక్కడ ఊరు బయటనున్న జగనన్న కాలనీ నందు నిర్మాణంలో ఉన్న ఒక గదిలో బంధించి ఇంటికి పోదామని మైనర్ బాలిక అడిగిన వినకుండా బలవంతంగా శారీరకంగా అనుభవించాడని 14వ తేదీ ఇమ్రాన్ నుండి తప్పించుకుని వచ్చి లింగాల పోలీస్ స్టేషన్‌లో మైనర్ బాలిక ఫిర్యాదు చేసిందని ఆ ఫిర్యాదు మేరకు లింగాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని ఆదివారం ఇమ్రాన్ ను అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అరెస్టు చేసిన ఇమ్రాన్ ను కోర్టు ముందు హాజరు పరచనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగాల మండల ఎస్సై అనిల్ కుమార్ పోలీసులు తదితరులు ఉన్నారు.

## జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం




**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా కుష్ఠు వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు నవంబర్ 17 నుంచి 30 వరకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సగిలి రవిబాబు తెలిపారు. ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వే కార్యక్రమాన్ని వైద్యాధికారులు ముబీన్, ఇలియ రాణి ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని సందర్శించి చర్మంపై స్పర్శలేని మచ్చలు, పుండ్లు, పాలి పోయినట్లు కనిపించే రాగిరంగు మచ్చలు ఉన్నవారిని గుర్తించాల్సిందిగా సూచించారు. ఇంటింటి సర్వేకు ఆశా కార్యకర్తలు వచ్చినప్పుడు ప్రజలు అనుమానిత లక్షణాలు ఉంటే తప్పక చూపించాలని కోరారు. ఎం.డి.టి మందులతో కుష్ఠు పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. కుష్ఠు రహిత సమాజం కోసం అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.సర్వేకు అవసరమైన మెటీరియల్‌ను ఆశా కార్యకర్తలకు పంపిణీ చేశారు.

విధానంపై ఫిజియోథెరపిస్టు విక్టర్ మనోహర్, డిపిఎంఓ సురేష్‌కుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం, ఆశా నోడల్ అధికారులు, సూపర్‌వైజర్లు కృష్ణప్రియా, శోభన్‌బాబు, ఏఎన్ ఎంలు వెంకటసుబ్బమ్మ, గంగాదేవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మహిత, ఆశాకార్యకర్తలు గంగభవాని, మేరీ, అంగన్‌వాడి గంగవతి పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి అంబులం,పడి పూజ

### శరణం అయ్యప్ప అంటూ వేడుకున్న భక్తులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని మెడికల్ కళాశాల సమీపంలో ఉన్న తాలూకా రైతు విభాగపు అధ్యక్షుడు సారెడ్డిచంద్రశేఖర్ రెడ్డి, సారెడ్డి లక్ష్మీనారాయణమ్మల నివాసంలో సోమవారం అయ్యప్ప స్వామి అంబులం పూజను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అరటి మొద్దులతో మండపాలను ఏర్పాటు చేసి రక, రకాల పువ్వులతో అలంకరించిన మండపాలలో అయ్యప్ప స్వామి,గణపతి, కుమారస్వామి విగ్రహాలకు పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా గురుస్వాములు అంబకపల్లె మహా పాదయాత్ర గురుస్వామి శ్రీనివాసరెడ్డి, అయ్యప్ప స్వామి ఆలయ అర్చకులు సాయి స్వాములు ముందుగా గణపతి, కుమారస్వామిలకు భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామ విగ్రహానికి పంచామృత అభిషేకం, కుంకుమ, చందన, పసుపు, భస్మాభిషేకాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి అయ్యప్ప మాల ధరించిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామియే శరణమయ్యప్ప అంటూ స్వామిని వేడుకున్నారు. అంతరం అయ్యప్ప స్వామి 18 మెట్లను ప్రత్యేకంగా అలంకరించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ఆలకించిన భక్తి గీతాలతో ప్రాంగణమంతా మార్మోగింది. ఈ సందర్భంగా సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక నాలుగవ సోమవారం పురస్కరించుకుని తన నివాసంలో అంబులం పూజ అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు అలాగే కార్తీక మాసం రోజు అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష ఏర్పాటు చేయడం తనకు దేవుని ఇచ్చిన వరంల భావిస్తున్నట్లు ఆయన తెలిపారు అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు భిక్షను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు నల్లరెడ్డి పల్లె జుగుట్ట భాస్కర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి హేమంత్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బుధవారం కామ సముద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**పులివెందుల, మేజర్‌న్యూస్:** లింగాల మండలం కామ సముద్రం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి, గ్రామ పెద్దల సంయుక్త ఆధ్వర్యంలో ఎల్‌వి ప్రసాద్ కంటి వైద్య విజ్ఞాన సంస్థ, వైయస్ రాజారెడ్డి కంటి ఆసుపత్రి వారి సహకారంతో బుధవారం కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం నందు కంటికి సంబందించిన సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరం అయిన వారికి ఉచితంగా మందులు, శస్త్ర చికిత్సలు చేయబడును. కావున కంటి సమస్యలు గల కామసముద్రం పంచాయతీ లోని ప్రజలు ఈ సదావకాశన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా రాజు కోరారు.

## విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం నుండి వీరభద్ర స్వామి వారికి నైవేద్యం సమర్పణ



**చాపాడు, మేజర్‌న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా అల్లాడుపల్లె దేవలాలు సమీపంలో నిర్మిస్తున్న విశ్వబ్రాహ్మణ అన్న సత్రం నుండి గత మూడు వారాలలుగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారికి నైవేద్యం సమర్పించడం జరిగుతుంది. అలాగే ఈ 4వ సోమవారం కూడా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారికి నైవేద్యమును తీసుకొని పోవడం జరిగిందని సత్రం నిర్వాహకులు కమ్మర మురళీ కృష్ణాచార్యులు తెలిపారు. కుల, మత భేదం లేకుండా నూతనంగా నిర్మిస్తున్న విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రంలో అన్నవితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు -కమ్మర మురళీ కృష్ణాచార్యులు, ఉపాధ్యక్షులు - గొడ్లవీటి నాగరత్నాచార్యులు, ప్రధాన కార్యదర్శి - వడ్ల శ్రీధర్ ఆచార్యులు, ఉప కార్యదర్శి - బాణాల పద్మనాభాచార్యులు, కోశాధికారి - అందె గురుబ్రహ్మ చార్యులు మరియు కమిటీ సభ్యులు కమ్మర బాలయ్య ఆచార్యులు, గొడ్లవీటి విశ్వ నాధాచార్యులు, కరమల బాల సుబ్రహ్మణ్యం ఆచార్యులు, యావన్మంది విశ్వబ్రాహ్మణ సంగీయులు పాల్గొన్నారు.

## మహిళ భద్రతపై అవగాహన



**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** ముద్దనూరు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో, మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ముద్దనూరు సిఐ దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా తగు జాగ్రత్తలను తెలియజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యుడు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## దప్పిలేశ్వర క్షేత్రాన్ని నిదర్శించుకున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి దంపతులు

### ఆలయ సన్నిధిలో స్వామికి ప్రత్యేక పూజలు



**బి కోడూర్, మేజర్‌న్యూస్ :** దప్పిలేశ్వర క్షేత్రాన్నిని సోమవారం దర్శించుకున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి దంపతులు ఆలయ సన్నిధిలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల, బి. కోడూరు, గోపవరం మండలాల మధ్య గల గానుగపెంట పంచాయితీ పరిధిలో ఉన్న శ్రీ దప్పిలేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలోని నాలుగవ సోమవారం సందర్భంగా, బి. కోడూరు మండలం పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి సతీమణి తులసమ్మ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, దంపతులను పూలమాలలు, శాలువాతో సత్కరించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజేశ్వరి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, బి కోడూరు సర్పంచ్ మునిరెడ్డి, పార్టీ నాయకుడు ఎంఆర్ఎఫ్ రమణారెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కోన మల్లేశ్వర స్వామి తిరుణాల



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని శ్రీ కోన మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్తీక మాసంలో చివరి సోమవారం సందర్భంగా కోన మల్లేశ్వర ఆలయంలో భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి మరియు జిల్లాల నుండి భక్తులు కిటకిటలాడారు. తెల్లవారుజామున నాలుగు గంటల సాయంత్రం ఎనిమిది గంటల వరకు దీపారాధన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసం వచ్చిందంటే శివాలయాలలో భక్తులతో కిటకిటలాడమే కాకుండా, భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలలు శివమాలలు వేయడం హిందువులు సాంప్రదాయంగా జరుగుతుంది. కార్తీకమాసం మొదటి వారం నుంచి నాలుగో వారం వరకు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు, కాయ కర్పూరాలను భక్తులు స్వామి వారికి సమర్పించి స్వామిని దర్శించుకునేందుకు లింగాల మండల వాసులు ఈ ఆలయానికి తండోపతండాలుగ తరలి వస్తారని కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ప్రతి రోజు ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి పది గంటల వరకు నిత్య అన్నదానం ఈ కోన మల్లేశ్వరస్వామి దేవస్థానంలో కొనసాగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు. శ్రీ కోన మల్లేశ్వర స్వామి భక్తుల రద్దీని చూసి ఎస్సై అనిల్ కుమార్ మరియు వారి సిబ్బంది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎక్కడ సాంఘిక కళాభాలకు కావు లేకుండా అవాంఛన సంఘటనలు జరగకుండా భక్తులకు ఎటువంటి ఆటంకాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



తొండూరు మేజర్‌న్యూస్ : జాతీయ గ్రంథాలయ 58వ వారోత్సవాల సందర్భంగా తొండూరులోని జెడ్పీ హైస్కూలులో సోమవారం శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో 60మంది విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలను గ్రంథాలయ అధికారిణి స్వరూప రాణి పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జోరుగా శనగ సాగు



**తొండూరు మేజర్‌న్యూస్** : మండల వ్యాప్తంగా పలు ప్రాంతాలలో శనగ సాగు జోరుగా సాగుతోంది. మొంథా తుఫాన్ అనంతరం వానలు కాస్త తగ్గడంతో పొలాలు ఇప్పుడిప్పుడే తడి ఆరుతున్నాయి. రైతులు శనగ సాగు చేయడానికి సిద్ధమయ్యారు. అదను దాటుతున్నా అధిక సంఖ్యలో రైతులు పప్పు శనగ సాగు వైపే మొగ్గు చూపుతున్నార్ను గత నాలుగు రోజులుగా తడి ఆరిన పొలాల్లో విస్తారంగా శనగ సాగు చేస్తున్నారు. దీంతో ఎక్కడ చూసినా పొలాల్లో అన్నదాతల కోలాహలం కనిపిస్తోంది.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారు మాధవి పెడుతున్నారు. నగరంలో మాసాపేట కూడలిలో మన కడప-స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని సోమవారం సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే మాధవి, రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి రోడ్ల పరిస్థితి, చెత్త నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, వీధిలైట్లు, తదితర ప్రజా సమస్యలను పరిశీలించి, స్థానిక ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ : సీఎం చంద్రబాబు

**పులివెందుల మేజర్‌న్యూస్:** రైతులకు సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారు. ఈనెల 19న అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులను కడప జిల్లా కమలాపురంలో సీఎం చంద్రబాబు విడుదల చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా అదేరోజు పీఎం కిసాన్ నిధులు విడుదల చేయనుంది. కేంద్రం రూ. 2వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 5వేలు కలిపి మొత్తం రూ. 7వేలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. అన్నదాత సుఖీభవ కింద రెండో విడతలో మొత్తం 46లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది.

## ఢిల్లీలో దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శన



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ చింతకొమ్మదిన్నె మండలం మరియు కడప జిల్లాకు చెందిన ఎంఆర్పీఎస్, ఎంఎస్‌పి, బుడగ జంగం సంఘాల నాయకులు సోమవారం ఢిల్లీలో పెద్ద ఎత్తున "దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శన" నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో సుమారు 50 మంది నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి కడప జిల్లా అధ్యక్షుడు మాతయ్య బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి దళితులపై అనేక దాడులు జరుగుతున్నా వాటిని అరికట్టేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో ఎన్నో చట్టాలు చేర్చారని తెలిపారు. దళితులపై దాడులు జరిగితే కఠిన చర్యలు తీసుకునేందుకు పార్లమెంటు కూడా పలు చట్టాలు ప్రవేశపెట్టినప్పటికీ ప్రస్తుతం దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును కూడా అగ్రవర్ణాల దాడులు విడవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి ఒక దళితుడు అనే కారణంతోనే ఆయనపై దాడి జరిగిందని అటువంటి దాడి చేసిన వారిపై ఇప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడం దేశానికి చెడ్డపేరు తెస్తోందని మాతయ్య బాబు అన్నారు. దేశ పరిపాలనలో కీలకమైన బాధ్యతలు వహించే అధికారులు నాయకులు ఇటువంటి దాడులను అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల దళితులను సమీకరించి ఢిల్లీలో మహా ధర్నాకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి కడప జిల్లా అధ్యక్షుడు మాతయ్య బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు, బుడగ జంగం నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ అవశ్యకతపై వ్యాసరచన పోటీలు



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చెన్నూరు శాఖా గ్రంథాలయంలో సోమవారం వ్యాసరచన పోటీలను కార్యక్రమాన్ని అర్ అర్ హైస్కూల్ కరస్పాండెంట్ రామిరెడ్డి ఆధ్వర్యంలో "గ్రంథాలయాలు వాటి అవశ్యకత"అనే అంశం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో దాదాపు 60 మంది విద్యార్థులు పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి ఎస్.నాగాంజలి, స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు అరుణ పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం తాడిగొట్ల పంచాయతీలో నూతన గ్రామ సచివాలయాన్ని సోమవారం కమలాపురం శాసన సభ్యులు పుత్తా చైతన్య రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య, రహదారుల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు, వీధి లైట్ల లోపాలు వంటి అంశాలపై ప్రజలు తెలియజేయగా అక్కడే ఉన్న అధికారులు మరియు నాయకులతో చర్చించిన ఎమ్మెల్యే ఈ సమస్యలను అత్యంత ప్రాధాన్యంతో వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీజేపీ మండల నాయకులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేయండి

### అదనపు ఎస్పీ కె.ప్రకాష్ బాబు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అదనపు ఎస్.పి కె.ప్రకాష్ బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు అదనపు ఎస్.పి పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలు మూలల నుండి వచ్చిన ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి డీఎస్పీ అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

## రైతు భరోసా రాష్ట్ర వాటా పెండింగ్ పెట్టకుండా 9 వేలు చెల్లించాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏవి. రమణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** అధిక వర్షాలతో రైతు రాష్ట్రంలో పైర్లు పెట్టుకునే అవకాశం లేకుండా పెట్టిన పైర్లు సరిగా పండక, పకృతి వైపరీత్యాన్ని ఎదుర్కొని రైతు పండించిన ఉల్లి, మొక్కజొన్న వంటి పంటలకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుకు పెండింగ్ లో ఉన్న 9000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే ప్రయత్నం చేయకుండా పీఎం కిసాన్ 2000తో పాటు రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపాయలు రైతుకు ఈనెల 19వ తేదీ అందజేస్తామని ప్రకటించడం చూస్తుంటే రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని సోమవారం దువ్వూరులో రైతు సేవా సమితి మండల అధ్యక్ష,కార్యదర్శులు కటారి రాఘవేంద్ర, కృష్ణయ్య లతో కలసి రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ అన్నారు. ఈ సందర్భంగా ఏవి. రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇతర సంక్షేమ పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో ఒకేసారి చెల్లించి తన కుటుంబంతోపాటు అందరి ఆకలి తీర్చే రైతుకు దశలవారీ విధానం అవలంబించడం మిగతా 4000 రైతుకు చెల్లిస్తాడా లేక గత సంవత్సరం మాదిరి ఎగరగొడతాడని రైతులు ఆందోళన చెందుతున్నారు . రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు పూర్తిస్థాయి అన్నదాత సుఖీభవ చెల్లించి రైతుల ఆందోళన తీర్చాలని అన్నారు.

## బ్రహ్మంగారిమఠానికి పోటెత్తిన భక్తులు

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** కార్థిక మాసం చివరి సోమవారం సందర్భంగా బ్రహ్మంగారిమఠంలో భక్తులు పోటెత్తారు. వేలాదిగా వివిధ ప్రాంతాల నుంచి బ్రహ్మంగారిని దర్శించుకోవడంతోపాటు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి భక్తి చాటుకున్నారు అనంతరం బ్రహ్మ సాగరను సందర్శించి సేద తీరారు. దీపాల కార్యక్రమాన్ని మేనేజర్ ఈశ్వర చారి దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం భక్తులకు మఠం యాజమాన్యం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

బ్రహ్మంసాగర్ వద్ద : ఆచార వ్యవహారాలలో భాగంగా కొత్త బస్వాపురం గ్రామస్తులు బ్రహ్మ సాగర్ వద్ద వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మేళతాళాలతో ఊరేగింపుగా బ్రహ్మం సాగర్ అతిథి గృహం చేరుకొని వనభోజనం కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక సోమవారం సందర్భంగా బ్రహ్మం సాగర్ ను చూసేందుకు వచ్చిన భక్తులకు పిలిచి మరి అన్నదానం చేశారు.

## వైద్య సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజేష్ కుమార్



**బికోడూర్ మేజర్‌న్యూస్ :** చంద్రన్న చికిత్స (104)వాహనం లో వైద్య సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి అని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. బద్వేల్ మండలం తోట్టిగారిపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, రాజుపాలెం సచివాలయం పరిధి లోని అప్పరాజుపేట లో 104,లేప్రోసి కేస్ డిటెక్షన్ క్యాంపైన్లు మరియు సంక్రమణ అసంకరమైన వ్యాధులు సర్వేలో పాల్గొనడం అయినది, ఈ కార్యక్రమం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజష్ కుమార్ మాట్లాడుతూ, 104 చంద్రన్న చికిత్స వాహనం నందు రక్తపోటుకు షుగర్ వ్యాధులకు సంబంధించినటువంటి వైద్యం చేయబడునని మరియు క్యాన్సర్‌కు సంబంధించినటువంటి ప్రతి 30 సంవత్సరాల పైబడిన అందరికి కూడా పరీక్షలు చేయించుకొని తొందర్లో వ్యాధి లక్షణాలు ఉన్నటువంటి పై హాస్పిటల్ కు తెలియజేసి మెరుగైన వైద్యం అందించ బడునని తెలియజేయడమైనది, అదేవిదంగా పాఠశాల, అంగన్వాడీ సెంటర సందర్శించి బాల బాలికల వైద్య పరీక్షలు నిర్వహించడమైంది ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, బి. వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రవతి, హెల్త్ సూపెర్వైజర్ కె. వెంకటమ్మ 104 సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ రాధ,ఏఎన్ఎం విజయ శాంతి, టీబీ సూపర్వైజర్ ప్రసాద్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**తొండూరు మేజర్‌న్యూస్ :** మంగళవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 13:00గంటల వరకు 33/11 KV Mallela సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి మల్లెల టౌన్ మరియు 11కెవి దేవరకోన feeders లైన్ మెయింటెనెన్స్ కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. దయచేసి ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా విద్యుత్ ఏఈ వి.బాలసంజీవులు ఓ ప్రకటనలో తెలిపారు.

## గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం మైదుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీల్లో నిర్వహించడం జరిగింది. ఈ పోటీ నందు సుమారు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాఖా గ్రంథాలయ అధికారి మనోహర్ మాట్లాడుతూ ఈ వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం రోజున బహుమతులు అందజేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బయో కెమిస్ట్రీ స్కాలర్ నవీన్‌కు డాక్టరేట్



**వై.వి.యూ. . పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం బయో కెమిస్ట్రీ స్కాలర్ పి. నవీన్ కు వై.వి.యూ డాక్టరేట్ ను ప్రకటించింది. స్కాలర్ పి.నవీన్ ఆ శాఖ ఆచార్యులు పి. రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో " ప్రినటెల్ ఎక్స్పొజర్ ఆఫ్ జస్టొరెటిక్ ఆన్ మేల్ అండ్ ఫిమేల్ రేప్రొడెక్టివ్ హెల్త్ ఇన్ విస్టర్ ర్యాట్స్ "అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికిసమర్పించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి మార్గదర్శకం మేరకు నియమితులైన పరీక్షకుల బోర్డు అలానే వైవా వోస్ కమిటీ సిఫార్సుల ఆధారంగా నవీన్ థీసిస్ డాక్టరేట్ నకు అర్హత ఉన్నట్లు ప్రకటించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కె.ఎస్.వి కృష్ణారావు స్కాలర్ పి నవీన్ కు పీహెచ్డీ నోటిఫికేషన్ ను ప్రకటించారు. నవీన్ రాసిన పరిశోధన పత్రాలు పలు జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా నవీన్ ను పలువురు అభినందించారు.

## ఎమ్మెల్యే దాతృత్వం... బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

### జయమ్మ కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సాయం

### వెంకట రామయ్యకు టిడిపి అధికారంతో నెలకు 15 వేల పెన్షన్

### ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కొట్లూరు గ్రామపంచాయతీ బాకరాపురం గ్రామానికి చెందిన అంబవత్తుల జయమ్మ ఇటీవల మరణించగా, ఆమె తెలుగుదేశం పార్టీ సభ్యురాలిగా ఉండటం నేపథ్యంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చర్యలతో వారి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందినట్లు వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి తెలిపారు, అదే గ్రామానికి చెందిన మండల తెలుగు యువత అధ్యక్షుడు నాగ సుబ్బారెడ్డి కృషితో మృతురాలికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డు ఉండటం వలన మంచి జరిగిందని తెలిపారు, అనంతరం లేబాక నాగేశ్వర్ రెడ్డి, నాగ సుబ్బారెడ్డిలు కలిసి జయమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలందరికీ అండగా నిలుస్తుందని, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఎల్లప్పుడూ ప్రజలకు సేవ చేయడానికి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు, అలాగే జయమ్మ భర్త అంబవత్తుల వెంకట రామయ్య పెరాలసిస్‌తో బాధపడుతున్న నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం వలన వెంకటరామయ్యకు ప్రతి నెల రూ.15,000 పెన్షన్ అందుతుందన్నారు, అంబవత్తుల వెంకట రామయ్య కుటుంబ సభ్యులు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిని కలిసి అందించిన సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు, టిడిపి సభ్యత్వం ఉన్న ప్రతీ కార్యకర్తకు, కుటుంబానికి చంద్రబాబు అండగా ఉంటారని, పార్టీ ప్రజల కోసం ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.





## బండలాగుడు పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల తాలూకాలోని వేముల మండలం పరిధిలో ఉన్న నారేపల్లి గ్రామంలో ఎద్దుల బండి పోటీలకు ప్రజల నుండి భారీ స్పందన వచ్చింది. వేముల మండలం, నారెపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ మొపూరి భైరవేశ్వర స్వామి దేవస్థానం పరిసరాల్లో కార్తీక మాసం సందర్భంగా, గ్రామీణ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఎద్దుల బండ లాగుడు పోటీలు



విజృంభంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు కేవలం ఉమ్మడి కడప జిల్లా నుంచే కాక, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని వివిధ జిల్లాల నుంచి ఎద్దులు తరలివచ్చాయి. పోటీదారులు ఉత్సాహంగా పాల్గొని తమ ఎద్దుల జట్ల సామర్థ్యాన్ని ప్రదర్శించారు. ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను ఉత్సాహంగా వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి "గ్రామీణ క్రీడలు మన పూర్వీకుల వారసత్వం. రైతు సోదరుల శ్రమ, వారి జీవన విధానం, పశుసంవర్ధన పట్ల ప్రేమను ప్రపంచానికి పరిచయం చేసే కార్యక్రమాలు ఇటువంటి పోటీలు. ఇలాంటి సాంప్రదాయ ఉత్సవాలు గ్రామాల్లో తరతరాలకు నిలిచి ఉండాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల %గ్రాజ% శ్రీమతి మారెడ్డి లత రెడ్డి మొపూరి దేవాలయం ఛైర్మన్ ఓబులరెడ్డి రమణారెడ్డి , కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూరా రెడ్డి , తాళ్ళపల్లి వెంకటేశ్వర రెడ్డి ఓబులరెడ్డి శ్రీనివాసుల రెడ్డి చంద్ర ముచ్చుమర్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర వైద్యుల విభాగం సెక్రటరీగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైద్యుల విభాగపు సెక్రటరీగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం పోరుమామిళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా బద్వేలు నియోజకవర్గం యువ నాయకుడు మరియు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి చేతుల మీదుగా కేక్‌కట్ చేయించారు. వైసిపి రైతు విభాగం పోరుమామిళ్ల మండలం ఉపాధ్యక్షుడిగా సూర్య ప్రసాద్ నియమితులయ్యారు. అనంతరం డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి అప్పజెప్పినందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, మరియు ఎమ్మెల్యే డాక్టర్ సుధలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. జడ్పిటిసి



ముత్యాల ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షులు సీఎం బాష, వైస్ ఎంపీపీ రాజశేఖర్, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల అనుబంధ విభాగాల నాయకులు రాళ్లపల్లి నరసింహులు, గాజులపల్లె రవిచంద్ర రెడ్డి, తులసి సురేష్, చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, పెసల గణేష్, ఎంపీటీసీలు ఇషాక్, వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, నాయకులు సుబ్రహ్మణ్యం, శివయ్య, వెంకటసుబ్బయ్య, గంగయ్య, సీతారాం రెడ్డి, వార్డు మెంబర్ హుస్సేన్ పీరా, కల్లూరి రామిరెడ్డి, ఓబుల్ రెడ్డి,పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, నారాయణ, హుస్సేన్, హరిచంద్రరెడ్డి, అంజి పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ముద్దాయికి ఐదు నెలలు జైలు శిక్ష



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం, గుర్రప్పగారిపల్లె గ్రామంలో ఉన్న మద్దిమాను గుర్రప్ప స్వామి గుడి అన్నదాన సత్రంలో జరిగిన దొంగతనం పై పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినది. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం గుర్రాల మెట్ట కాలనీకి చెందిన అవుల రామకృష్ణ 33 సంవత్సరాలు ఈ కేసులో ముద్దాయి అతన్ని పోలీస్‌లు అరెస్టు చేశారు. సోమవారం 17వ తేదీ బద్వేల్ ఏజెసిజె కోర్టు న్యాయమూర్తి కేసును విచారించి, ముద్దాయికి అయిదు నెలల జైలు శిక్ష మరియు రూ. 500/- జరిమానా విధించారని పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి తెలిపారు. ఈ కేసులో కోర్టు కానిస్టేబుల్ గణేష్ పాల్గొన్నారు.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



**ప్రొద్దుటూరు,మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న పుష్పావతి అనే మహిళకు రక్తం తక్కువ ఉండటంతో బి పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఫౌండేషన్ సభ్యుడు మైకేల్ బాబు చేత స్థానిక ప్రభుత్వ గవర్నమెంట్ హాస్పిటల్ నందు బి పాజిటివ్ రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్ర కృపా అగ్ని షారోన్ ట్రస్ట్ సుమన్ బాబు, ప్రసన్న కుమార్, పాపి శెట్టి వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయంగా సోమేశ్వరుని కళ్యాణం



**రాజుపాళెం, మేజర్‌న్యూస్ :** కార్తీక మాసం చివరివారం శివాలయాల్లో భక్తులతో సందడి నెలకొంది గ్రామాల్లోని ఆలయాల్లో పెద్ద ఎత్తున మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు సోమవారం అర్కటవేముల గ్రామంలో పురాతన ఆలయాన్ని జీర్ణోదరణ గావించిన శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో గణపతి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో ఉదయం ఈ ఆలయంలో త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ సోమేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు వీరేంద్ర కుమార్ కళ్యాణ తంతును నిర్వహించారు ప్రతి ఏటా ఈ ఆలయంలో స్వామి అమ్మవార్ల కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగావస్తోంది సాయంత్రం త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ సోమేశ్వర స్వామి గ్రామోత్సవం వైభవంగా జరిగింది ఈ కళ్యాణ ఉత్సవంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## సౌదీలో 45 మంది భారతీయుల మృతి బాధాకరం

### కాంగ్రెస్ పార్టీ నేతల సంతాపం



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** సౌదీ అరేబియా దేశంలోని మక్కా ,మదీనా పవిత్ర యాత్ర సందర్భంగా అక్కడ జరిగిన బస్సు దగ్ధం ప్రమాద సంఘటనలో 45 మంది భారతీయులు మృతి చెందడం పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ సంతాపం తెలిపారు. కడపలో సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పవిత్రమైన ఉమ్రా పర్యటనకు వెళ్లిన వారు మక్కా పవిత్ర సందర్శన అనంతరం అక్కడినుండి మదీనాకు వెళుతున్న మార్గమధ్యంలో ఆయిల్ ట్యాంకర్ ను బస్సు ఢీకొన్న ప్రమాదంలో వారందరూ కాలిపోయి చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మొత్తం 45 మంది ప్రయాణిస్తున్న బస్సులో ఒకరు ప్రమాదం బారీ నుంచి యటపడ్డారని తెలిపారు. మృతులందరూ భారతీయులు కావడం మనసు కలచి వేసిందన్నారు .ప్రధానంగా తెలంగాణ రాష్ట్రానికి చెందినవారుగా ప్రాథమిక సమాచారం అందిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. అవసరమైతే భారతదేశం నుండి అధికారుల బృందం, మృతుల కుటుంబాల లో ఒక్కొక్కరిని అక్కడి తీసుకెళ్లి విచారించాలని డిమాండ్ చేశారు.

## న్యాయవాదుల హక్కుల కోసం నిరంతర పోరాటం

### ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్ కుమార్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోనూ దేశంలోనూ అపరిష్కృతంగా ఉన్న న్యాయవాదుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు , జాతీయ కార్యదర్శిఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్ కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికలు సందర్భంగా అన్నమయ్య కడప జిల్లాలలోఆయన 17న పర్యటన చేశారు ఈ సందర్భంగా కడప న్యాయవాదులను ఉద్దేశించి కోర్ట్ ఆవరణంలో మాట్లాడారు. 1982లో జస్టిస్ కృష్ణయ్యర్ ఆధ్వర్యంలో దేశంలో ఏర్పడిన భారత న్యాయవాదుల సంఘం అప్పటినుండి న్యాయవాదుల సమస్యల పట్ల అంకితభావంతో పనిచేస్తూ రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవా భవంతో ఐఏఎల్ ముందుకు కొనసాగుతుందని రాష్ట్రంలోని న్యాయవాదుల అనేక సమస్యలను పరిష్కరించడంలో ఐఏఎల్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా కృషి చేస్తుందని న్యాయవాదులు తమకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చి బార్ కౌన్సిల్ సభ్యుడుగా మళ్లీ తనను గెలిపించినట్లయితే న్యాయవాదుల హక్కుల కోసం మరింతగా కృషి చేస్తానని న్యాయవాదులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రిటైర్డ్ జడ్జ్ ఇస్మాయిల్, కడప ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆనంద్ కుమార్ జాయింట్ సెక్రెటరీ మిఠాయిగిరి ఖాదర్బాషా, రామ కొండయ్య, రాయచోటి బార్‌అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి బాషా ఉపాధ్యక్షులు ధనుంజయ్ కుమార్ ట్రెజరర్ ఆదిరెడ్డి నాయక్ రాయచోటి న్యాయవాదులు పాల్గొన్నారు.

## రూ.9 వేలు పింఛన్ ఇవ్వాలని పింఛన్‌దారుల డిమాండ్

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయం దగ్గర 9000 పింఛన్ ఇవ్వాలని,పెన్షనర్లలకు వైద్య సౌకర్యం కలిపించాలని,1000 రూపాయల పిన్షన్తో జీవినం కొనసాగేది ఇబ్బంది గా ఉంది అని పెంచాలని పులివెందుల ఆర్ డి ఓ చెన్నయ్య కు ఏపీ పెన్షనర్స్ మరియు రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆయా సంఘం నాయకులు,ఎన్జీవో లోని రిటైర్డ్ పింఛన్స్ నాయకులు, సిఐటియు నాయకులు, నిరసన తెలిపి,ఆర్డీవోకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతు EPS పెన్షనర్స్ కి 9000 డి ఎ ఇవ్వాలని ఈఎస్ఐ పద్ధతి ద్వారా ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని రైల్వే లో సీనియర్ సిటిజన్స్ కి రాయితీని పునరుద్ధరించాలని వారు కోరారు. అనేక ఉద్యమాలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం హయ్యర్ ఆప్షన్ సౌకర్యం కల్పించలేదని 1000 పెన్షన్తో ఎలా జీవించాలని కాబట్టి కనీస పెన్షన్ ప్రభుత్వ లెక్కల ప్రకారం ఒక మనిషి కుటుంబానికి 9000 తో జీవించవచ్చుఅని లేఖలో పొందుపరిచారు. దశ సంపద అభివృద్ధిలో అనేక కర్మాగారాల్లో పని చేసే కార్మికులకు వెయ్యి రూపాయలతో జీవనం చాలా దుర్భరం గా ఉంటుందని సత్వరమే చర్యలు తీసుకొని 9000 పెన్షన్ వచ్చేలా చూడాలని కోరారు. పింఛన్ కొరకు ఈ నెల 9,10 తేదీలలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపడతామని లేక ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్లు మరియు రిటైర్డ్ ఉద్యోగుల పులివెందుల అధ్యక్షుడు పాపిరెడ్డి,పులివెందుల సిఐటియు నాయకుడు గపూర్,ఏపీఎన్జీవో పెన్షనర్ కొండారెడ్డి,ఎలక్ట్రికల్ పెన్షనర్ సుబ్రమణ్యం, పులివెందుల చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి సుమారు 55 మంది రిటైర్డ్ పెన్షనర్ల ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఉద్ధృతంగా ఎల్ఐసి మొబైల్ వాహనాల ప్రచారం ప్రారంభం

**జెండా ఊపి ప్రారంభించిన ఎల్ఐసి ఎస్.డి.ఎం. రవికుమార్**

**కడప డివిజన్లో ఆరు జిల్లాల్లో 10 వాహనాలు**

**నవంబర్ 17 నుంచి 27 వరకు ప్రచారం**

**ఈ ఏడాది కూడా లక్ష్యాలు అధిగమిస్తాం**

**కడప సిటీ మేజర్‌న్యూస్ :** దాదాపు 6 లక్షల పాలసీలు ఒకేరోజు సేకరించి 2025 జనవరి 20 న ఒక్కరోజులో అత్యధిక పాలసీలు సేకరించిన బీమా సంస్థగా ఎల్ఐసి గిన్నిస్ రికార్డు సాధించిందనీ, అదే స్ఫూర్తితో ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం పనిచేస్తున్నామని ఎల్ఐసి కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ జి. కె.ఆర్.వి. రవికుమార్ అన్నారు. స్థానిక ఎల్ఐసి కార్యాలయ సమీపంలో మొబైల్ వెహికల్ ప్రచారాన్ని జెండా ఊపి ప్రారంభిస్తూ అయినా మాట్లాడారు. కడప డివిజన్ పరిధిలోని కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో 10 మొబైల్ వాహనాలను రంగంలోకి దించుతున్నామని అన్నారు. నవంబర్ 17 నుండి 27 దాకా అంటే 11 రోజులపాటు 10 వాహనాలు, నికరంగా 110 రోజులు అన్నట్టు, ఎల్ఐసి అందిస్తున్న పథకాలను ప్రచారం చేస్తామని అన్నారు. కడప డివిజన్ గత ఆర్థిక సంవత్సరంలో జోన్ లోను, జాతీయ స్థాయిలోనూ మంచి వ్యాపారం చేసి గుర్తింపు పొందిందని, ఈ ఏడాది కూడా ఎల్ఐసి సాధించబోయే వ్యాపార విజయాల్లో కడప డివిజన్ పాత్ర గణనీయంగా ఉంటుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. పాలసీదారుల నమ్మకమే,




ఏజెంట్ల శ్రమ పట్టుదలే, సిబ్బంది అంకిత భావమే తమ సంస్థకు శ్రీరామరక్ష అని అన్నారు. బలమైన ఎల్ఐసి శక్తివంతమైన భారతదేశానికి అవసరమన్న అవగాహనతో తాము ముందుకు సాగుతున్నామని, ప్రజలు తప్పక అదరిస్తారని అన్నారు. ఈ మొబైల్ వాహనాల ప్రచార ప్రారంభ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ రామకృష్ణ, ఇతర మేనేజర్లు సత్య ప్రసాద్, సాల్మన్‌రాజు, మురళీధర్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకటకృష్ణ, ఆర్కాట్ శ్రీనివాస్, ప్రసాద్, రాకేష్, అవధానం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు జాబితా సచివాలయాలలో సామాజిక తనిఖీ

**లింగాల మేజర్ న్యూస్:-** లింగాల మండలం లోని రైతు సేవ కేంద్రాలలో ఖరీఫ్ 2025 ఈ పంట నమోదు జాబితాను సామాజిక తనిఖీ మరియు గ్రామ సభలను సోమవారం లింగాల, బోనాల, వెలిదండ్ల,రైతు సేవ కేంద్రాలలో జరపడం జరిగిందని అందులో భాగంగా లింగాలలలో జరగుతున్న పంట నమోదు జాబితా, గ్రామ సభలో మండల వ్యవసాయధికారి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ మండలం లోని ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో ఈ పంట నమోదు ఖరీఫ్ 2025 కి సంబందించి పూర్తి అయినది అని, సామాజిక తనిఖీ కోసం ఈ పంట అర్హుల జాబితాను అన్ని రైతు సేవ కేంద్రల వద్ద ప్రదర్శిస్తునామాని ఈ జాబితాల పై రైతుల నుంచి అభ్యంతరాల స్వీకరణ కోసం రైతు సేవ కేంద్రాలలో గ్రామ సభలు నిర్వహిస్తునామాని ఆయన తెలిపారు. ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు వారి వివరాలు అనగా రైతుల పేర్లు ,సర్వే నెంబర్లను,విస్తీర్ణం,పంట సాగు పద్దతి తదితర వివరాలు నమోదులో ఎక్కడైనా పొరపాటు జరిగి ఉంటే వాటిని సరిచేసుకోవాలని,అభ్యంతరాలు ఏవైనా ఉంటే వ్రాత పూర్వకంగా తెలియ చేయాలని ఆయన రైతులకు తెలిపారు. వాటిలో ఏమైనా అభ్యంతరాలను సరిచూసి పరిష్కరిస్తామని ఆయన తెలియచేసారు. అభ్యంతరాలను పరిష్కరించిన అనంతరం తుది జాబితాను రైతు సేవ కేంద్రాలలో ప్రదర్శిస్తామని అని తెలిపారు . ఖరీఫ్ 2025 కు సంబంధించి ఈ పంట నమోదు గ్రామ వ్యవసాయ సహాయకులు ,గ్రామ రెవెన్యూ అధికారులు, ధృవీకరణ పూర్తిఅయినది. ఈ ఖరీఫ్ పంట కాలంలో 6700 మంది రైతులకు సంబందించి 22639 ఎకరాలు పంట నమోదు చేయడం జరిగిందని తెలియచేసారు. తుది జాబితా ఆధారంగానే పంట నష్ట పరిహారం, పంటల భీమా మరియు సున్నా వడ్డీ పంట రుణాలు వంటి వాటికి అర్హత పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు విక్టోరియా రాణి , రామసుందర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలి



**కడప ఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్:** మక్కా బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ తమ సానుభూతి వ్యక్తపరుస్తున్నామని కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైనార్టీ విభాగం నాయకులు ఖాదర్ ఖాన్,మాజీ మైనార్టీ నగర అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్ లు తెలిపారు. సోమవారం ఖాదర్ ఖాన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బీహార్ ఎన్నికల్లో ఈవీఎం ద్వారా ఎన్నికలు జరగబట్టే బిజెపి అధికారంలోకి వచ్చిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా జరిగి ఉంటే అధికారంలోకి వచ్చేది కాదని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరగాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. బిజెపి అధికారంలో ఉంటే అన్ని వర్గాలకు సమచిత న్యాయం జరగదన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి ప్రజలకు మేలు చేసే దిశలో లేవన్నారు. బీహార్ లో జరిగిన ఎన్నికల్లో బీహార్లో జరిగిన ఎన్నికల్లో బిజెపి కుట్రపూరితంగా వ్యవహరించిందని ఎద్దేవా చేశారు. ఏపీలో రాబోవు ఎన్నికల్లో ఈవీఎంలు తొలగించి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎన్నికల నిర్వహించాలన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. మక్కా కు వెళ్లే బస్సు ప్రమాదంలో 45 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరపున సానుభూతిని వ్యక్తపరిచారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్సీ,బీసీ,మైనార్టీ యువతకు రుణాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## శివనామస్మరణతో పులకించిన భక్తులు



**కొండాపురం మేజర్‌న్యూస్:** కొండాపురం మండలం గండ్లూరు గ్రామం లో ఉన్న శివాలయం లో విశేష పూజలు జరిగాయి చివరి కార్తీక సోమవారం కావడం తో భక్తుల రద్దీ విపరీతంగా ఉంది. భక్తులు క్యూలైన్ పాటించి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు శివాలయ అర్చకులు రమణాచారి మాట్లాడుతూ ఈరోజు రాత్రి భజన కార్యక్రమలు ప్రసాదాలు పంపిణి జరుగుతుందని చెప్పారు. భక్తులు సుందరకరమైన అలంకరణతో దీపాలంకరణతో వున్న తమ ఇష్టదైవాన్నీ దర్శించి భక్తపారవశ్యం చెందారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం

### తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి - ఎంపీడీఓ జె. సుబ్బారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని తహసీల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి లు అధికారులను ఆదేశించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ శాఖల మండల అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంజీవరెడ్డి ఎంపీడీవో సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఉపాధి ఏపీఓ లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి, సౌజన్య పాల్గొన్నారు.

## వేముల గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలు



**వేముల మేజర్‌న్యూస్ :** వేముల మండలంలోని శాఖ గ్రంథాలయం లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల లో భాగంగా సోమవారం ఉదయం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను వేముల గ్రంథాలయ అధికారి నారుబోయిన గంగాధర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో 50 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు,ఈ చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 20వ తేదీన బహుమతులు ప్రధానం చేయబడునని గ్రంథాలయ అధికారి నారుబోయిన గంగాధర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల ఎంపీపీ మెయిన్ స్కూల్ హెడ్మాస్టర్ దాదా పీర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, పాఠకులు వలి,షామీర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మునెయ్య స్వామి తిరుణాల



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక రామేశ్వరం లో వున్న శ్రీ మునెయ్య స్వామి వారి ఆలయంలో కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా తిరుణాల మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణ, మండలం నుండే కాక ఇతర ప్రాంతాల నుంచి కూడా మునెయ్య స్వామి వారి భక్తులు విచ్చేయడంతో ఆలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. పాల్గొన్న భక్తులు స్వామివారికి తలనీలాలు, జంతు బలులు సమర్పించి మొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు రావడంతో క్యూలైన్లలో దర్శనానికి ఎక్కువ సమయం పట్టింది.

## హరహర మహాదేవ శంభో శంకర



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కార్తీక చివరి సోమవారం సందర్భంగా ఈశ్వరునికి అత్యుత ప్రీతికరమైన రోజు శివయ్య ను పూజించడానికి ఉపవాసం దానధర్మాలు చేయడానికి శివాలయాలను దర్శించడానికి చాలా పవిత్రమైన రోజుగా భక్తులు భావిస్తారు. కార్తిక చివరి సోమవారం సందర్భంగా మండల పరిధిలోని పాత దువ్వూరులో భీమలింగేశ్వర స్వామి ఆలయం నందు,నీలాపురం గ్రామ సమీపంలో వున్నా కొండ్రాయఈశ్వర స్వామి ఆలయంనందు,పుల్లారెడ్డి పేట, చింతకుంట, గుడిపాడు, పెద్దజొన్నవరం, పెద్దసింగనపల్లె, గొల్లపల్లె, కానగూడూరు, ఇడమడక గోపులాపురం గుండాల ఈశ్వర స్వామి, నల్లమల్ల అడవులలో వెలిసిన మల్లెగుండేశ్వర స్వామి శివఆలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అన్ని శివాలయాలలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే జిల్లెల్ల గ్రామంలో వీరభద్ర స్వామి ఆలయంలో వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తుల సహాయంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్తీక సోమవారం రోజున చేసే ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయడంవల్ల ఏడు జన్మల పాపాలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు, శివయ్యకు ప్రీతి పాత్రమైన మాసం కార్తీక మాసం మొత్తం శివయ్యకు ప్రీతికరమైన నది అందులో కార్తీక సోమవారాని కి ప్రత్యేకత ప్రాముఖ్యత ఉంది. ఉపవాసం ఉండి శివయ్యకు ప్రత్యేక పూజల చేస్తే పాపాలు తొలగిపోతాయి. మోక్షం లభిస్తుందని పురాణం చెబుతుందని, కార్తీక సోమవారం శివాలయాలను దర్శించడం శివయ్యకు అభిషేకం చేయడం దానధర్మాలు చేయడం దీపారాధన చేయడం వంటివి భక్తులు చేస్తారని కార్తీక సోమవారం అయితే అది శుభ ఫలితాలకు సాంకేతికమని పండితులు చెబుతారు. కార్తీక మాసంలో పురాణం చదవడం వినడం కూడా మంచిదని పండితులు చెబుతూ ఉంటారు.కార్తీక మాసంలో సోమవారం రోజున శివయ్యను భక్తితో ఆరాధిస్తే పుణ్యం వస్తుందని భక్తులు భావిస్తారు. రాత్రికి వివిధ గ్రామాలలో హరి భజన కోలాటం నిర్వహించారు.

## రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ తీవ్ర ఆగ్రహం




ఖాజీపేట మేజర్‌న్యూస్ : ఖాజీపేట మండల ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సర్వసభ సమావేశంలో రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం తీవ్ర చర్చకు దారితీసింది. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మండలంలో పెరుగుతున్న ప్రజా సమస్యలపై అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా రావులపల్లె ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి పాటిమీద పల్లె గ్రామనికి సంబంధించిన సర్వే నంబరు తప్పుగా మరో వ్యక్తికి ఆన్‌లైన్ అయిన విషయంపై ఇప్పటికే మూడు సార్లు పిర్యాదులు చేసినా, సమస్య పరిష్కారం కోసం ఎన్నిసార్లు వెళ్లినా అధికారులు పట్టించుకోలేదని ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ విషయంపై ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ రెవెన్యూ అధికారులను ప్రశ్నించగా, రీ సర్వేలో రీమార్కుల వల్ల ఆలస్యం జరిగింది’ అని అధికారులు సమాధానం ఇచ్చారు. దీనిపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజా సమస్యలను ఇలా విస్మరించడం సరికాదని హెచ్చరించారు. తక్షణ చర్యలు తీసుకుని సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

## గ్రామీణ సాంప్రదాయాలకు పెద్దపీట

### ఎద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించిన జడ్పీటీసీ లతా రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్ : కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా, వేములలోని నల్లచేరువు పల్లె వద్ద కొలువై ఉన్న మోపురి భైర్వేశ్వర స్వామి ఆలయంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, దేవస్థానం పరిసరాల్లో గ్రామీణ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే “ఎద్దుల బండ లాగుడు పోటీలను” వారు ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ పోటీలలో గెలిచిన విజేతలకు నగదు బహుమతి అందజేశారు.

## గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చదరంగం పోటీలు




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కడప నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులకు పలు అంశాలపై వారం రోజుల పాటు పోటీలు నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా సోమవారం జిల్లా కేంద్ర గ్రందాలయము నందు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎలిశెట్టి పవన్ కుమార్ చదరంగం పోటీలు ప్రారంబించారు. ఈ పోటీలను ప్రారంబిస్తూ కార్యదర్శి ఆయన మాట్లాడుతూ చదరంగం మేథో క్రీడల్లో ముందు వరసలో ఉంటుందన్నారు. ఇతర క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని ఇస్తే ఇలాంటి క్రీడలు మేదోశక్తి ని ఇస్తుందని తెలిపారు.ఈనెల 20 వ తేదిన నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల, కడప నందు వివిధ పోటీల యందు గెలుపొందిన విజేతలకు గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు సమావేశములో నందు ప్రధానం చేయగలమని తెలిపారు. ఈ చదరంగం పోటీలకు న్యాయనిర్ణేతగా ఆంధ్ర ప్రదేశ్ చెస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ అనిస్ దర్బారి,చీఫ్ ఆర్బిటర్ శ్రీకాంత్, ఆర్బిటర్ సబిహ వ్యవహరించారు.ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ సీనియర్ అసిస్టెంట్ పి.రాజకుమార్, గ్రంధాలయాదికారులు జి. రాజకుమార్, సురేష్, నవాబ్ జాన్, జేమ్స్, సుబ్బమ్మ, రామప్రతాప్ ,శేఖర్, వెంకటరమణ, గౌస్, ఇబ్రాం సాహెబ్, ఈ చదరంగం పోటీలలో 34 మంది పాల్గొన్నారు.

## వైభవంగా చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహోత్సవం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా తొగటవీర క్షత్రియుల కుల దైవం చౌడేశ్వరి అమ్మవారికి జ్యోతి మహోత్సవం నిర్వహించారు. ఆదివారం రాత్రి నుండి పట్టణంలోని రామేశ్వరం, శ్రీరామనగర్, హనుమాన్ నగర్, వినాయక నగర్, దేవాంగపేట, మేదరవీధి, ఆర్ట్స్ కాలేజీ రోడ్డు, చౌడేశ్వరి నగర్ తదితర ప్రాంతాల్లో వున్న అమ్మవారి ఆలయాల వద్ద ఆలయ కమిటీ సభ్యులు జ్యోతి మహోత్సవం నిర్వహించారు. ఆలయాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అగ్నిగుండం ద్వారా జ్యోతి ఎత్తుకున్న వారు ప్రవేశించి ఆలయాల సమీపంలోని పురవీధులలో జ్యోతి మహోత్సవం సాగింది. ఉదయం వరకు ఉత్సాహంగా ఈ కార్యక్రమం జరిగింది.

## సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా పనిచేయాలి

**నూతన నగర కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో**
**కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి**



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కడప నగర నూతన కమిటీ సభ్యులచే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాస రెడ్డి, పార్టీ అబ్జర్వర్ ఎమ్మెల్సీ బీటీ నాయుడు లు ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు పార్టీ ఆశయాలకు అనుగుణంగా, క్రమశిక్షణ, ప్రజా నిబద్ధతలను పాటిస్తూ ప్రజలతో నేరుగా అనుసంధానమై పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను చేతన స్థాయిలో గుర్తించి, ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి పేదవారికి వేగంగా అందేలా పనిచేయాలని చెప్పారు. టిడిపి బలోపేతం, ప్రజా చేరిక విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో నూతన కమిటీల పాత్ర కీలకమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా నిజాయితీతో, సేవా భావంతో, బలమైన టీం వర్క్ తో ముందుకు సాగాలని చెప్పారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి గ్రామోత్సవం



**చాపాడు, మేజర్‌న్యూస్ :** చాపాడు మండల పరిధిలోని అల్లాడుపల్లిలో గల శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి గ్రామోత్సవం కార్తీక మాసం నాలుగవ సోమవారం ఆలయ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్, ఈవో శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం తెల్లవారుజాము నుండి స్వామివారికి అలంకరణలతో పాటు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకొనుటకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అర్చకులు స్వామీవారి తీర్థ ప్రసాదములు అందించారు. గ్రామోత్సవంలో మహిళలు కోలాటము, చెక్కభజన కార్యక్రమాలతో ముందుకు సాగారు. అక్కడికి వచ్చిన భక్తులకు సర్వజన అన్నదాన సత్రంలో ఆలయ చైర్మన్ పెరుగు వీరనారాయణ, సభ్యులు వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## జూదరుల అరెస్ట్

**చెన్నూరు, మేజర్‌న్యూస్ :** చెన్నూరు మండల పరిధిలోని రాజంపేట బైపాస్ సమీపంలో పాలంపల్లి క్రాస్ రోడ్డు వద్ద జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ కృష్ణా రెడ్డి తెలిపారు.జూదరుల వద్ద నుండి పేకముక్కలతో పాటు 5200 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని వారి మీద కేసు నమోదు చేశామన్నారు.

## 19న ఉచిత కంటి వైద్య శిబిరం

**మదర్ తెరిసా సేవ సమితి సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**



కమలాపురం మేజర్‌న్యూస్: కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ (బుధవారం) న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ నేత్ర వైద్య శిబిరంలో కంటికి సంబంధించిన వివిధ వ్యాధులకు నిపుణులచే పూర్తిస్థాయి పరీక్షలు నిర్వహించబడతాయి. డాక్టర్ సూచనల మేరకు మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్టు తరపున అవసరమైన మందులు మరియు కంటి అద్దాలు పూర్తిగా ఉచితంగా పంపిణీ చేయబడతాయి. అదేవిధంగా అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయించబడునని తెలిపారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

**అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన పురవీధులు - అశ్వమేధ వాహనంపై ఊరేగిన హరిహర సుతుడు**
**సాంప్రదాయ దుస్తులలో దీపం పట్టుకున్న మహిళలు**




**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** మండల పరిధి లోని పుల్లూరు పంచాయతీలో గల శ్రీ అ య్యప్ప స్వామి గ్రామోత్సవం సోమవారం ఆలయ నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం తెల్లవారుజాము నుండి స్వామివారికి అలంకరణలతో పాటు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం లడ్డు వేలం పాట నిర్వహించారు. లడ్డు వేలం పాటలో బీసీ కాలనీకి చెందిన ఎంపరాల రవి (చిన్న) రూ.59000లకు స్వామి వారి లడ్డును దక్కించుకున్నారు. సాయంత్రం మూడు గంటలకు గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో మహిళలు సాంప్రదాయ దుస్తులలో దీపాలు వెలిగించి ద్వీప కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కన్నె స్వాములు కలశంతో పురవీధుల గుండా అయ్యప్ప స్వామివారి గీతాలు ఆలపిస్తూ తిరిగారు. ఈ గ్రామోత్సవంలో అయ్యప్ప స్వామి గ్రామంలోని పురవీధుల గుండా అశ్వ వేద వాహనంపై ఊరేగింపు గా రాగా గ్రామస్తులు స్వామివారికి కాయ కర్పూరం అందజేశారు. అయ్యప్ప స్వామి భక్తులకు, గ్రామస్తులకు, అయ్యప్ప స్వామి ఆలయ అధ్యక్షులు పత్తి వెంకట కృష్ణారెడ్డి, ఆలయకమిటీ సభ్యులు,గురుస్వాములు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు,దీపాలు వెలిగించిన మహిళలకు, గ్రామస్తుల లకు (బిక్ష) అన్నప్రసాదము ఏర్పాటు చేశారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

**కనువిందు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు - మహిళలు గ్రామోత్సవం వెంబడి దీపాలు పట్టుకుని ప్రదర్శన**



**బద్వేల్, మేజర్‌న్యూస్:** హరిహర సుతుడు అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవాన్ని అంగరంగ వైభవంగా నెల్లూరు రోడ్డులో వెలిసి ఉన్న అయ్యప్ప స్వామి దేవస్థాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. స్వామివారికి ఎంతో ప్రీతికరమైన కార్తీక మాసం సందర్భంగా చివరి నాలుగో సోమవారం అయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని పోరుమామిళ్ల రోడ్డులోని నాగుల చెరువు సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి గుడి నుంచి స్వామి వారి గ్రామోత్సవం ప్రత్యేక పూజలు నిర్వహించిప్రత్యేక వివిధ రకాల పూలతో అలంకరించిన హరిహర సుతుని అయ్యప్ప స్వామి మంగళరూప దర్శనాన్ని భక్తులకు దర్శన భాగ్యం కలిగేలా ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా ఏర్పాటు చేశారు. పోరుమామిళ్ల రోడ్డులో మొదలైన బ్రహ్మోత్సవం నెల్లూరు రోడ్డులో వెలసియున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం వరకు స్వామివారి గ్రామసభ నిర్వహించారు.గ్రామోత్సవం వెంబడి మహిళలు చిన్నారులు దీపాలు పట్టుకొని స్వామివారి నామస్మరణతో గ్రామ ఉత్సవం వెంటపడి పలు వీధుల గుండా అయ్యప్ప స్వామి దేవస్థానం వరకు కొనసాగారు. స్వామి గ్రామస్తులు సందర్భముగా పలు సాంస్కృతి కార్యక్రమాలతో పాటు అయ్యప్ప స్వామి భక్తులు స్వామి శరణు ఘోషలతో భజనలు చేస్తూ ముందుకు సాగారు. ఆలయ కమిటీ నిర్వాహకులు సాంస్కృతి కార్యక్రమాలతో పాటు భారీ ఎత్తున బాణాసంచా పేలుస్తూ ప్రధాన రహదారుల వెంబడి స్వామివారి గ్రామోత్సవాన్ని వైభవముగా నిర్వహించారు. గ్రామోత్సవం సందర్భంగా భక్తులు స్వామికి కాయా కర్పూరం అందించి భక్తిని చాటుకున్నారు. గ్రామంలో పాల్గొనేందుకు బద్వేల్ పట్టణ చుట్టూ పరిసర ప్రాంతాలలోని అయ్యప్ప స్వామి భక్తులు వేలాదిమంది పాల్గొని స్వామి వారిని దర్శించుకుని స్వామివారి నామస్మరణతో ప్రధాన రహదారుల గుండా భజనలు చేస్తూ నెల్లూరులో వెలిసింది అయ్యప్ప స్వామి దేవస్థానం సన్నిధి వరకు నిర్వహించారు. గ్రామోత్సవంలో పాల్గొన్న ప్రతి అయ్యప్ప స్వామి భక్తికి భక్తులకు దేవస్థానం కమిటీ నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## డంపింగ్ యార్డు తొలగించాలి

**కాంగ్రెస్ ఇంఛార్జ్ ధృవకుమార్ రెడ్డి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణ శివారులోని డంపింగ్ యార్డును తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దృవకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ నాయకులతో కలిసి స్థానిక ఇఓ నాగభూషణం రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఊరిలోని చెత్తను పాపాగ్ని నది పరిసరాల్లో వేస్తున్నారని, గతంలో పాములూరు గుట్ట ప్రాంతాల్లో కేటాయించారన్నారు. కానీ ఆ ప్రాంతంలో మార్చేందుకు వివిధ కారణాలు చెబుతున్నారని మండిపడ్డారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని, గతంలో ఏర్పాటు చేసిన ప్రాంతంలో డంపింగ్ యార్డు తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, వేంపల్లె మండల అధ్యక్షుడు రామకృష్ణ, చక్రాయపేట మండల అధ్యక్షుడు రామాంజనేయులు రెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ఆకాశ దీపం

**హైదరాబాద్‌కు చెందిన భక్తులు లక్ష రూపాయల విరాళం**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ఆకాశ దీపం నిర్వహించారు. అదే విధంగా హైదరాబాద్ నగరం కాచిగూడకు చెందిన కొలిశెట్టి ప్రవీణ్ కుమార్, వైష్ణవి వారి కుమార్తె ఇక్షిత విరాళంగా రూ.1,00,000/- ఆలయ అసిస్టెంట్ కమీషనరు జె. వెంకట సుబ్బయ్య, ధర్మకర్తల మండలి అధ్యకుడు ఆలయ చైర్మన్ వంగల నారాయ రెడ్డి ఆలయ అర్చక వారి సమక్షములో అందచేశారు. అదేవిధంగా చివరి కార్తీక సోమవారం సందర్భంగా వేకువ జామున నుండి ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, నోములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తాదులు విరివిగా పాల్గొని స్వామి అమ్మవారులను దర్శించుకొని, భక్తాదులకు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంకాలం ఆకాశ దీపం కార్యక్రమం నిర్వహించారు. కాగా నాలుగవ సోమవారము ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా టూ టౌన్ పోలీస్ డిపార్ట్మెంట్ వారు బందోబస్త్ నిర్వహించారు.

# ఘనంగా రామలింగేశ్వర స్వామి తిరుణాల మహోత్సవం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక రామేశ్వర్వంలో పెన్నానదీ తీరాన సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్టితమైన శ్రీ రామలింగేశ్వర స్వామి, రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో సోమవారం కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా తిరుణాల మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఆలయ మూలవిరాట్టులకు ప్రత్యేక గో క్షీర, పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు, విశేష పుష్పాలంకరణ నిర్వహించారు. అదేవిధంగా గంగా రాజరాజేశ్వరీ దేవి సమేత రామలింగేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల సందర్శనార్థం ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కాయ, కర్పూరం సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం ఈఓ శ్రీధర్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు భక్తులకు అన్న ప్రసాద సేవ నిర్వహించారు.

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



గోపవరం మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణంలోని వెలసియున్న రూపరాంపేట శివాలయంలో భక్తులతో కిటకిటక లాడింది. కార్తీక మాసం నాలుగవ సోమవారం చివర కావడంతో దంపతులు సూర్యోదయ పూర్వమే స్వామి వారిని దర్శించుకుని వేద పండితుల మంత్రాలు నడుమ శివునికి రుద్రాభిషేకం పంచామృత అభిషేకాలతో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి ని దర్శించుకుని మహిళలు ఆలయ ప్రాంగణంలో తమ వెంట తెచ్చుకున్న బియ్యం పిండితో పసుపు కుంకుమలతో సాంప్రదాయబద్ధంగా ముగ్గులు అలంకరించి వాటి మధ్యన వివిధ రకాల పూలతో అలంకరించిన అనంతరం 365 వత్తులు వెలిగించి కాయ కర్పూరం అర్పించి తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారి సన్నిధిలో భక్తులకు ఎలాంటి సౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి స్వామి వారిని దర్శించుకునేలా ప్రత్యేకఏర్పాట్లు చేశారు . ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఇబ్బందులు జరగకుండా అర్బన్ సీఎం లింగప్ప ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి నిఘ పెట్టారు. అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు అన్న ప్రసాద వితరణ అందించారు. స్వామివారిని దర్శించుకున్నలు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తికమాస పూజలు



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల మండల పరిధిలోని శైవ క్షేత్రాలలో 4వ సోమవారం కావడంతో శైవ క్షేత్రాలు భక్తులతో కిటికీటలాడాయి. కార్తిక వారంలో చివరి వారం కావడంతో పులివెందుల మండల పరిధిలోని నామాలగుండు నల్లపురెడ్డి పల్లె గ్రామ సమీపంలో ఉన్న గుండాలయ్య కోన పంచలింగాల కోనలలో శివ భక్తులతో శివాలయాలు శివనామ స్మరణలతో మారుమోగాయి అలాగే ముట్నూతల పల్లె గ్రామ సమీపంలో ఉన్న కోన గవేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని హరహర మహాదేవ శంభో శంకర అంటూ ఆ శివపార్వతులను దర్శించుకున్నారు. ఆలయాల వద్ద భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నప్రసాదాలను అందజేశారు.

# నలపరెడ్డిపల్లెలో కేబుల్ వైర్లు చోరీ ఆందోళనలో అన్నదాతలు

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గం లోని రైతులు కొండ పొలాల వద్ద కేబుల్ వైర్ల చోరీలు ఆగడం లేదు మొన్న లింగాల మండలంలోని మురారింతల అంబకపల్లి గ్రామాల్లో రైతుల పొలాల్లో కేబుల్ వైర్లను గుర్తుతెలియ వ్యక్తులు అపహరించి తీసుకెళ్లారు. కేబుల్ వైర్ల చోరీలు జరిగి వారం రోజులు కాకముందే పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో 14 మంది రైతులుకు సంబంధించిన 14 మోటార్ల వద్ద ఉన్న కేబుల్ వైర్లను అపహరించి తీసుకెళ్లినట్లు బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరుసుగా కేబుల్ వైర్ల చోరీలు జరుగుతున్న సంబంధిత పోలీసులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు తప్ప ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. అసలే పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో మోటార్ల వద్ద ఉన్న కేబుల్ వైర్లు అపరించుకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. నల్లపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి గంగరాజు వెంకటరెడ్డి ఆంజనేయులు రవి, శివశంకర్ శ్రీనివాసులు శేఖర్ రెడ్డి తో పాటు మరో ఎనిమిది మంది రైతుల తోటల వద్ద ఉన్న సుమారు రెండు లక్షల విలువ చేసే కేబుల్ వైర్లు అపహరించి తీసుకెళ్లారని రైతులు వాపోతున్నారు. కేబుల్ వైర్లతోపాటు అక్కడ ఉన్న స్టార్టర్లు కూడా కాలిపోయాయని రైతులంటున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీసులు పులివెందుల లింగాల మండలాలలో వరుసగా రైతులకు సంబంధించిన కేబుల్ వైర్లు చోరీలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వరుసగా కేబుల్ వైర్లు దొంగతనాలు జరుగుతున్న చోరీల్లో అరికట్టడంలో పోలీసులు విఫలమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.. కేబుల్ వైర్ల చోరీల విషయంలో పోలీసులు ప్రేక్షకు పాత్ర పోషిస్తున్నడంతోనే దొంగలు కేబుల్ వైర్లు టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత పోలీస్ అధికారులు స్పందించి కేబుల్ వైర్లు చోరీలు జరగకుండా గట్టి నిగా ఉంచాలని రైతులు గ్రామాల ప్రజలు కోరుతున్నారు



# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక యర్రగుంట్ల రోడ్డు లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం దాదాపు 14 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలకు మంచి సదుపాయాలతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ రానుందని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి 14 కోట్ల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి కుర్చీలు, వీల్ చైర్స్, బెడ్శీట్లు ఆసుపత్రి సిబ్బందికి అందజేశారు. అదేవిధంగా త్వరలోనే ఆసుపత్రిలో ఖాళీగా వున్న స్టాఫ్ నర్స్, తదితర పోస్టులు కూడా భర్తీ కానున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, డిసిహెచ్ డాక్టర్ హిమదేవి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ సుజాత, ఆర్ఎంఓ శివరాం, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ పద్మజా, నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ హుస్సేన్, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముక్తియార్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, టీడీపీ ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు పేట చంద్రశేఖర్, లింగాపురం ఏజిఆర్ బ్యాంకు ఛైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టీఎన్టీయుసి జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్, కౌన్సిలర్లు కొవ్వూరు స్వాతి, వంగనూరు మురళీధర్ రెడ్డి, జిలాన్, మునీర్, కమాల్ భాష, కంకర గౌస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు నరేంద్ర, జనసేన జిలాన్, ఘంటసాల వెంకటేశ్వర్లు, మున్నా, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, మార్తల గురివి రెడ్డి, బేపారి గౌస్ బాషా, తలారి రమేష్, నూరి, మీగడ చంద్ర, చెన్నారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శానిటేషన్ సూపర్వైజర్స్‌ను విధుల్లోకి తీసుకోవాలని వినతి

కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : కడప రిమ్స్ జిజిహెచ్ నందు గత పది, పదిహేను సంవత్సరాలుగా పనిచేస్తున్న శానిటేషన్ సూపర్వైజర్ ను అకారణంగా తొలగించిన పద్మావతి హాస్పిటల్ మేనేజ్మెంట్ సర్వీసు యాజమాన్యంపై చర్యలు తీసుకుని , తొలగించిన సూపర్వైజర్స్ ను విధుల్లోకి తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శ్రీమతి అతిథి సింగారికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ సిఐటియు నగర్ అధ్యక్ష కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్యలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ రిమ్స్ ప్రారంభం నుంచి పనిచేస్తున్నారని తెలిపారు. కొత్తగా వచ్చినటువంటి కాంట్రాక్టర్ కార్మికులను అకారణంగా, నోటీసు ఇవ్వకుండా తొలగించడం సరైనది కాదని తెలిపారు. చాలా సంవత్సరాలుగా ,రిమ్స్ జిజిహెచ్ నందు పని చేస్తున్న వారిని, తొలగించడం ఇంతకన్నా దుర్మార్గం ఒకటి ఉండదని తెలిపారు .మూడేళ్లకు, ఐదేళ్లకోఒకసారివచ్చే కాంట్రాక్టర్, వర్కర్ల మీద పెత్తనం చేయడం సరైనది కాదని తెలిపారు .కార్మికుల శ్రమను కొల్లగొట్టి వారి శ్రమకు తగిన ఫలితం ఇవ్వకుండా కార్మికుల మీద పెత్తనం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అకారణంగా తొలగించిన పద్మావతి హాస్పిటల్ మేనేజ్మెంట్ సర్వీస్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని ,ఆ కాంట్రాక్ట్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని విజ్ఞప్తి చేశారు.



# సిఐఐ సమ్మిట్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికీకరణ, ఉపాధి - ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: విశాఖ సిఐఐ సమ్మిట్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికీకరణ జరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వైజాగ్ లో ఈనెల 14,15 తేదీలలో జరిగిన సిఐఐ సమ్మిట్ ద్వారా 613 ఒప్పందాలు జరిగాయని, 13లక్షల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు సుముఖత వ్యక్తం చేశారని, దీని ద్వారా దాదాపు 16 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటనలు, సిఐఐ సమ్మిట్ ద్వారా పారిశ్రామిక వేత్తలను ఆకర్షించారని, అభివృద్ధ వికేంద్రీకరణ కు ప్రాధాన్యత ఇస్తూ ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ మూడు ప్రాంతాల్లో సమగ్ర టఅభివృద్ధికి కట్టుబడి వున్నారని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాయలసీమ ప్రాంతంలో కూడా ఈ సమ్మిట్ ద్వారా పరిశ్రమలు రానున్నాయని, కడప జిల్లాలో చింతా, హెక్సా, జెన్ రిపోర్ట్ వంటి సంస్థలు రానున్నాయని వివరించారు. వీరు పరిశ్రమల ఏర్పాటు కోసం సింగిల్ విండో ద్వారా దరఖాస్తు చేసుకున్న వెంటనే ఈజ్ ఆఫ్ డూయింగ్ కింద 21 రోజుల్లో అనుమతి లభిస్తుందని తెలిపారు. ఇటీవల చౌడూరు వద్ద ఎంఎస్ఎంఈ పార్క్ ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు కల్పించామన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్, సగర కార్పోరేషన్ డైరెక్టర్ సీతంపల్లె చంద్ర, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## 12 వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మునిసిపల్ ఎగ్సిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గుత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా 12వ రోజు సోమవారం నియోజకవర్గ యువజన విభాగం ఆధ్వర్యంలో నియజకవర్గ అధ్యక్షులు ద్వార్శల గురునాథ్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు మోడెం సందీప్, ఎంపిటీసి తుపాకుల బాలాజీ నివాస్, మండల అధ్యక్షులు నాగు రామాంజినేయులు రెడ్డి , నియోజకవర్గ ఉపాధ్యక్షులు చంటి, వేంపల్లి శ్రీకాంత్ రెడ్డి, అర్షద్, విజయ్ కుమార్ రెడ్డి, నితిన్ రెడ్డి, పిట్టా వినయ్, శ్రీనాథ్ రెడ్డి, శంకర్ రెడ్డి, శ్రీను, చంద్ర శేఖర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, రహీమ్, రవి, బోడెల మల్లిఖార్జున్ రెడ్డి, స్టూడెంట్ వింగ్ జిల్లా కార్యదర్శి చైత్యన, ఎస్సీ సెలి పట్టణ కార్యదర్శి మేకల ప్రకాశం మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షికు సంఘీభావంగా వై.యస్.ఆర్.సి.పి కి చెందిన పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవరిలో పెద్దనపాడు లో ‘అల్లసాని పెద్దన’ విగ్రహావిష్కరణ



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఆంధ్ర కవిత్వ చరిత్రలో యుగపురుషుడు, ఆంధ్ర కవితా పితామహుడు, తెలుగులో తొలి ప్రబంధానికి శ్రీకారం చుట్టిన అఖండ ప్రజ్ఞాశాలి అల్లసాని పెద్దన నడయాడిన పెద్దన పాడు గ్రామం లో అల్లసాని పెద్దన విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. 2026 జనవరి మూడవ తేదీన జరిగే అల్లసాని పెద్దన విగ్రహ మహోత్సవ ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీ.శే. కొత్తపు యర్రపు రెడ్డి, లక్ష్మమ్మ ల మనుమడు గంగా చైతన్య కుమార్ రెడ్డి జ్ఞాపకార్థం ఎర్రగుంట్ల మండలం కోడూరు గ్రామ వాస్తవ్యులు కొత్తపు రామ మోహన్ రెడ్డి, కళావతమ్మ లు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ప్రసిద్ధ సినిమా నటులు, రచయిత, నాటక కర్త, ఆధ్యాత్మిక చింతనాపరుడు తనికెళ్ల భరణి విగ్రహావిష్కరణ చేస్తారని, ఈ సందర్భంగా అల్లసాని పెద్దన జీవితం – సాహిత్యం పై ప్రత్యేక సంచికను తెస్తున్నామని, శతాధిక కవి సమ్మేళనాన్ని ఏర్పాటు చేశామన్నారు. విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న కొత్తపు రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్యపు పురవీధుల్లో శ్రీకృష్ణదేవరాయలతో సమానంగా ఊరేగిన అల్లసాని పెద్దన నివాస స్థలం కడప జిల్లా కమలాపురం తాలూకా పెద్దనపాడు గ్రామం కావడం మన అదృష్టమని, ఆనాటి ప్రజలు ఒక నూతన సాహిత్య ప్రక్రియకు ఎదురుచూస్తున్నారని గ్రహించిన పెద్దన మార్కండేయ పురాణం ఆధారంగా 800 పద్యాలతో మనుచరిత్రను అద్భుతంగా రచించి రాయలవారితో ‘ఆంధ్ర కవితా పితామహా ‘అని పిలిపించుకున్నారన్నారు. అల్లసాని పెదన విగ్రహాన్ని ఆయన నివసించిన గ్రామం లో తన ఆధ్వర్యంలో ఆవిష్కరించబడడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. శతాధిక కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు అల్లసాని పెద్దన జీవితం – సాహిత్యం పై పద్యాలు లేక కవితల రూపం లో డిసెంబర్ 5 వ తేదీ లోపల పంపాలని, కవితలు పంపాలనుకునే వారు 7700003399 నంబర్కు వాట్సప్ చేయాలని, ఎంపికయిన కవితలను గ్రంథ రూపంలో ప్రచురిస్తామన్నారు.

### కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాల పై విచారణ జరిపించాలి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిల్లాలో పదో తరగతి పరీక్ష ఫీజు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పరీక్షా ఫీజుకు నిబంధనలకు విరుద్ధంగా అదనంగా వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ మరియు పిడిఎస్ యు, ఏ ఎస్ వై ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పిజిఆర్ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యాశాఖ నిబంధనల ప్రకారం పదవ తరగతి పరీక్ష ఫీజు 125 రూపాయలు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రుల దగ్గర నుండి వసూలు చేయవలసి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి రసీదులు ఇవ్వకుండా 1000 రూపాయల నుండి1500 వరకు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలు వసూలు చేస్తున్నారని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు.

## కొండ భూమికబ్జాదారులపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్



**గోపవరం మేజర్‌న్యూస్ :** కొండ భూమికబ్జాదారులపై రెవెన్యూ అధికారులుచర్యలు తీసుకోవాలిఅనికొండలు గుట్టలు కొల్లగొట్టుతున్న నిద్ర వ్యవస్థలో రెవెన్యూ, అటవీ అధికారులు అలసత్వం వీడాలనిసిపిఐ ఎంఎల్ లిబరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబద్వేల్ నియోజకవర్గంలో సెలవు దినాలు అదును చూసుకొని కబ్జాదారులు రోజురోజుకి మితిమీరి పోతున్నారని, దొంగల చేతికి బీగాలు ఇచ్చిన సామెతగా విఆర్ఓ ఎమ్మార్వో లే ఏ ఏ సర్వే నెంబర్లో ఎంత భూమి ఉందో అని కబ్జారాయులకు సహకరిస్తున్నారని, కలసపాడు మండలం శంఖవరం గ్రామ పొలం మామిళ్లపల్లె సమీపంలో అటవీ భూమి 50 ఎకరాలు పైగా చదును చేసిన అక్రమ దారులపై చర్యలు తీసుకొని ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ .చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో డివిజనల్ అధికారి చంద్రమోహన్ కు గ్రీవెన్స్ సెల్ సందర్భంగా సోమవారం ఆ పార్టీ బృందం వినతి పత్రం సమర్పించారు.

నియోజకవర్గంలోని కలసపాడు మండలం మామిళ్ళపల్లి గ్రామ సమీపంలోనీ కొండ పోరంబోకు భూమిపై అధికార పార్టీ నేతలు కన్నేసి కబ్జాకు పాల్పడి పెద్దపెద్ద యంత్రాల సాయంతో కొండను సైతం చదును చేసి సుమారు 50 ఎకరాలు పైగా ఆక్రమించుకుంటున్నారని , ఇందుకు కలసపాడు రెవెన్యూ అధికారులు లక్షలాది రూపాయలు ముడుపులు తీసుకొని సహకరిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయని వారన్నారు. సర్వే నెంబర్ 2707లో వందలాది ఎకరాలు అటవి భూమిగా ఉందని, ఆ మేరకు ప్రభుత్వ రికార్డుల్లో కూడా అటవీ భూమిగా నమోదైనప్పటికీ భారీ యంత్రాలతో కొండలను సైతం యదేచ్ఛగా చదును చేస్తున్న అటు ఫారెస్ట్ అధికారులు కానీ, ఇటు రెవెన్యూ అధికారులు గానీ ఏమాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బద్వేల్ మండలం తిప్పనపల్లి, వీరబల్లి దగ్గర గోపవరం మండలం శ్రీనివాసపురం దగ్గర, బి కోడూరు మండలం బద్వేల్, పోరుమామిళ్ల మెయిన్ రోడ్డు ఇరుపక్కల పోరుమామిళ్ల, కాసినాయన ,కలసపాడు వంటి ప్రాంతాలలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు అధికార పార్టీ నేతలు కబ్జా చేస్తున్న రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పేదవాడు మూడు సెంట్లు ఇంటి జాగా కోసం ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే ఆదల బాధలుగా రెవెన్యూ అధికారులు పోలీసుల సాయంతో నిర్మించుకున్న ఇండ్లను కోల్చే అధికారులు ఎకరాలు ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఫామ్ హౌస్ లను నిర్మించుకుంటుంటే రెవెన్యూ అధికారులు కండ్లకు గంతలు కట్టుకొని నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. ఇప్పటికే కలసపాడు మండలంతో పాటు నియోజకవర్గంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూమిని కొండలు గుట్టలను అక్రమంగా సబ్ డివిజన్ చేసి ఆన్లైన్లో నమోదు కొరకు పెద్ద ఎత్తున లక్షలాది రూపాయలు చేతులు మారాయని వారన్నారు. తక్షణమే జిల్లా స్థాయి అధికారులతో నియోజకవర్గంలో ఉన్నత స్థాయి కమిటీ వేసి ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచాలని ఆయన కోరారు.

స్పందించిన ఆర్డీవో : సిపిఐ ఎంఎల్ బృందం పత్రిక క్లిప్పింగులు ఆర్డీవో గారి దృష్టికి తీసుకుపోవడంతో తక్షణమే ఆక్రమణకు గురైన కలసపాడు మండల భూములపై సాయంత్రం లోపు నివేదికలు తెప్పించాలని ఏవో గారికి ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కే .జకరయ్య ఏరియా కమిటీ సభ్యులు బాబు, మహబూబ్ బాషా, చంద్రపాల్, నారాయణ, శివరాం, పార్టీ నాయకులు ప్రవీణ్, సలీం , బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణను అడ్డుకోవాలని అఖిలపక్ష కమిటీ పర్యటన



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** కడప నడిబొడ్డున మాచుపల్లి బస్టాండ్ కు కూతవేటు దూరంలో నాగరాజు పల్లె గ్రామ పొలము సర్వేనెంబర్18/1 లోని య.0.30 గ్రామనత్తం భూమి ప్రస్తుతం మార్కెట్ రేటు ప్రకారం 4.50 కోట్ల రూపాయలు విలువ చేస్తుంది. సదరు ఆస్తిని అప్పనంగా కాజేయటానికి హైదరాబాదు మరియు అమెరికా వాసులు అయిన ధనవంతులు గట్టి ప్రయత్నం చేస్తున్నారని అఖిలపక్ష కమిటీ నాయకులు ఎస్ ఏ సత్తార్ (కాంగ్రెస్), బి నారాయణ–వెనుకబడ్డ ప్రాంతాల ఐక్య వేదిక నాయకులు, ఎస్ గురప్ప–బి ఎస్ పి, సీనియర్ జర్నలిస్టు ఆంజనేయులు తెలియజేశారు. నాయకులు ఈరోజు సదరు స్థలాన్ని పరిశీలించారు. స్థానికులతో విచారించగా అందులో 15 సెంట్లు పబ్లిక్ టాయిలెట్ స్థలం కూడా ఉన్నదని తెలిపారు. గత మున్సిపల్ కమిషనర్ 30 సెంట్లు స్థలంలో పార్కు ఏర్పాటు చేస్తామని తెలియజేశారని అఖిల పత్రిక కమిటీ నాయకులకు స్థానికులు తెలియజేశారు. సదరు స్థలం ఆక్రమణకు గురవుతున్నట్లు మునిసిపల్ మరియు రెవెన్యూ అధికారులకు తెలియజేసిన కానీ నిమ్మకు నీరు ఎత్తినట్లు చోద్యం చూస్తున్నారు తప్ప ఆక్రమణలను తొలగించేందుకు ఎటువంటి ప్రయత్నం చేయలేదని స్థానికులు అఖిలపక్ష కమిటీ బృందానికి తెలియజేశారు. ప్రభుత్వ విలువైన స్థలాన్ని రక్షించడంలో స్వాధీన పరుచుకోవడంలో ప్రజల అవసరార్థం పార్కు నిర్మాణంలోనూ అధికారులు మున్సిపల్ రెవిన్యూ అలసత్వం వహిస్తే అఖిలపట్ల కమిటీ ఆధ్వర్యంలో స్థానికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని స్థానిక ప్రజలకు అఖిలపక్ష కమిటీ నాయకులు పర్యటనలో భాగంగా గట్టి హామీ ఇచ్చారు విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే శ్రీ మాధవి రెడ్డి దృష్టికి తీసుకువెళతామని కూడా తెలిపారు.

## చెర్లోపల్లె ముంపు బాధితుల రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

### ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి డిమాండ్




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల రైతుసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వరదలకు చెర్లోపల్లి రైతాంగము ముంపునకు గురైన 12 వందల ఎకరాలకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు తిరువెంగళాపురం, కొత్తూరు, కొండుగారి పల్లె, టేకూరు, తిమ్మారెడ్డి పల్లె, తోకలపల్లె, కవలకుంట్ల, దుగ్గాయిపల్లె, టేకురుపేట, సూరి సిద్దు పల్లె గ్రామాల నుంచి రైతులు పంట నష్టాలు కల్పించాలి శాశ్వత పరిష్కారం చూపించాలి అంటూ ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పోరుమామిళ్ల చెరువు కింద చెర్లోపల్లె పంచాయతీ కింద 16 గ్రామాలు ఉన్నాయి ఈ 16 గ్రామాలకు సంబంధించిన భూములన్ని ఎక్కువ ఈ వరదల కారణంగా మునిగిపోతున్నాయని చేతికి వచ్చే పంట కూడా వరదల కారణంగా మునిగిపోయి రైతు నష్టాలా బారిన పడుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం కల్పించాలని వారన్నారు. వరదల కారణంగా కృష్ణా జలాలు రావడంతో చెర్లోపల్లి చెరువు కింద ఉన్నటువంటి 12వందల ఎకరాల రిజిస్టర్ భూములు మునిగిపోతున్నాయని ఈ భూములు రైతులు దాదాపు 500 నుంచి 600 మంది ఉన్నారని వీరందరూ ఏటా నష్టపోవడం జరుగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా బ్రహ్మ సాగర్ నుంచి బద్వేల్ చెరువుకు నీళ్లు వదలడంతో పోరుమామిళ్ల చెరువు కింద ఉండే చెర్లో పల్లెకు సంబంధించినటువంటి 1200 ఎకరాల భూమి రైతులందరూ ముంపుకు గురవడం చాలా బాధాకరమని వారన్నారు ఈ ముంపు బాధలను గత సంవత్సరాలగా రాజకీయ నాయకులు కల్లబొల్లు మాటలు చెప్పి వాళ్లతో ఓట్లు వేపించుకొని గద్దేనెక్కి వారికి ఏన్యాయం జరగలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నష్ట పోయినరైతుకు ఎకరా పోలము నకు 40వేలనుంచి 45వేలరుపాయలు ప్రభుత్వం వెంటనేచెల్లించాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ పోరుమామిళ్ల రైతు సంఘం మండల కార్యదర్శి యన్ భైరవప్రసాదు రైతులు రాజారెడ్డి, నాగిరెడ్డి, సుబ్బిరెడ్డి వెంకటరెడ్డి ఆదినారాయణ రెడ్డి బాలిరెడ్డి గోపాల్ రెడ్డి జయరామిరెడ్డి,రవికుమార్, రామసుబ్బారెడ్డి మహిళా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ గౌసియాబేగం పుల్లయ్య కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహర్షి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు విద్యార్థునులకు అవేర్నెస్ ప్రోగ్రాం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ మహర్షి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు విద్యార్థినీ లకు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది చదువుతోపాటుగా విద్యార్థులకు ప్రజెంట్ జనరేషన్ మహిళల పట్ల జరుగుతున్న ఆగడాలను విద్యార్థినిలు బయట సమాజంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చదువు పట్ల ఆసక్తి ఏవధంగా కనపరచాలి, నేటి సమాజంలో స్త్రీల పట్ల గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటి వాటి పై విద్యార్థునీకు కొన్ని మేలుకోవలు కొన్ని జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది ఈ ప్రోగ్రాంలో మహర్షి ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం మోహన్ సార్ , భాస్కర్ సార్ హెచ్ మ్ బాల ఓబయ్య సార్ సహకారాలతో ఈ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది ఈ ప్రోగ్రాంలో స్కూల్ మహిళ టీచర్స్ ప్రశాంతి, సాయి, శైలజ ప్రభావతి, షబానా, చాందిని, సుధా, రమాదేవి, శిరీష ,శ్వేత, జెసిల, రాగిష, విద్యార్థునులు అందరూ కలిసి ప్రోగ్రాం విజయవంతం చేశారు.

## దైవ దర్శనానికి వెళ్లిన మైనార్టీల మృతి దురదృష్టకరం

**వైసిపి రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు సాయినాధ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి**



కమలాపురం, మేజర్‌న్యూస్ : సౌదీ అరేబియాలో దేవదర్శనానికి వెళ్లిన తెలంగాణకు చెందిన మైనార్టీలు 42 మంది ప్రమాదవశాత్తు బస్సు ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. కమలాపురంలో సోమవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మక్కా మదీన యాత్ర ముస్లిం మైనార్టీలకు జీవిత ఆశయమని పేర్కొన్నారు.ఎంతో భక్తి ప్రపత్తులతో మక్కాను దర్శించుకుని మదీనాకు బస్సులో వెళుతుండగా బదర్ మదీనా ప్రాంతంలో డీజిల్ ట్యాంకర్‌ను బస్సు ఢీకొని 42 మంది తెలంగాణ మైనార్టీలు సజీవ దహనం కావడం అత్యంత దురదృష్టకర సంఘటనగా ఆయన పేర్కొన్నారు ఇందులో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది మృతి చెందడం కూడా చాలా ఆవేదన కలిగిస్తోందన్నారు. దైవ దర్శనానికి వెళ్తూ మృతి చెందిన హైదరాబాదుకు చెందిన 42 మంది ముస్లిం మైనార్టీల ఆత్మకు దేవుడు శాంతి ప్రసాదించాలని కోరారు.

## ఉమ్రా యాత్రికుల దుర్మరణంపై ఇస్మాయిల్ సంతాపం

**బస్సు అగ్ని ప్రమాదం బాధాకరం - ప్రభుత్వాలు వెంటనే స్పందించాలి**
**మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం, గాయపడిన వారికి మెరుగైన చికిత్స కోరిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ ఇస్మాయిల్**



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** సౌదీ అరేబియాలో మక్కా నుండి మదీనా వెళ్లే దారిలో జరిగిన ఘోర బస్సు అగ్ని ప్రమాదంలో 42 మంది ఉమ్రా యాత్రికులు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర వైఎస్సార్సీపీ సంయుక్త కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు, సోమవారం కమలాపురంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఘటనలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఉమ్రా యాత్రలో భాగంగా మక్కా నుండి మదీనా వెళుతున్న బస్సు అగ్ని ప్రమాదానికి గురై 42 మంది ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని పేర్కొన్నారు, ఈ ప్రమాదంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సంబంధిత చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, అలాగే గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందని ఇస్మాయిల్ కోరారు, మక్క ఉమ్రా యాత్రికుల దుర్మరణం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చిందన్నారు,మృతుల కుటుంబాలకు అల్లా శాంతి కలుగజేయాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సిటీ, ఎంఆర్ఐ ఫిల్మ్‌లను పేదలకు ఉచితంగా ప్రభుత్వమే ఇవ్వాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందించిన డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి,**
**ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సిటీ, ఎంఆర్ఐ ఫిల్మ్‌లను పేదలకు ఉచితం గా ప్రభుత్వమే ఇవ్వాలని డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి విజయజ్యోతి, ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష కోరారు. సోమవారం వారు ఈ విషయమై జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. పేద ప్రజలకు ఎటువంటి ఆంక్షలు విధించకుండా అవసరమైన రోగులకు ఎంఆర్ఐ సిటీ స్కానులు యాదవిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ ప్రాంగణంలో పేదవాడి దగ్గర నుంచి దండుకున్న కొట్లాడి రూపాయలు కాంట్రాక్టర్ తిరిగి పేద ప్రజలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రజల సొమ్మును కాజేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ డిసిహెచ్ఎస్ శాఖతో చర్చించారు. అనంతరం డిసిహెచ్ఎస్, ప్రభుత్వ ఆసుపత్రిలోని సంబంధిత ఉన్నతాధికారులకు ఈ అంశంపై విచారణ జరిపి, పేద రోగులకు అన్ని విధాలుగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ పేద రోగులు స్కానింగ్ కోసం ఆసుపత్రికి వస్తే, స్కానింగ్ రిపోర్ట్‌తో పాటు ఫిల్మ్ కోసం వేరే మొత్తాలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అయినా, పేదలపై అనవసర భారాలు వేస్తున్నాయి. ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకువచ్చాం. పేద ప్రజలకు వైద్యం అడ్డంకులు లేకుండా అందాలన్నది తనమ అభ్యర్థన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా హేమ సుందర్ రావు




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా హేమసుందర్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఎటువంటి సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను కాపాడతానని తెలియజేశారు.

## సామాజిక సేవలో వాలంటీర్లు ఆదర్శంగా నిలవాలి

**డాక్టర్ వెంకట్రామిరెడ్డి**




వై.వి.యూ. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: సామాజిక సేవలో పెండ్లిమర్రి డిగ్రీ కళాశాల ను వాలంటీర్లు ఆదర్శంగా నిలపాలని యోగివేమన యూనివర్సిటీ ఎన్ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డా. ఎన్ వెంకటరామిరెడ్డి అన్నారు. పెండ్లిమర్రి ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యోగివేమన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఎన్ వెంకటరామిరెడ్డి విద్యార్థుల సేవా గుణాన్ని ప్రశంసించారు. కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్ సేవ పట్ల నిబద్ధతను ప్రశంసించారు. ఇదే పంథాలో ఎన్ఎస్ఎస్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. విశిష్ఠ అతిథి డాక్టర్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సేవ గుణము అలవర్చుకోవాలన్నారు.కళాశాల ప్రిన్సిపల్ ఐ.ఎల్.ఎన్. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏడు రోజులగా ఎన్ఎస్‌ఎస్ సేవా శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో విద్యార్థులు కీలకపాత్ర వహించారన్నారు. దత్తత గ్రామంలో పరిశుభ్రత , అక్షరాస్యత - ఆవశ్యకత, ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన అంశాలను గురించి వాలంటీర్లు స్థానిక ప్రజలకు చక్కటి అవగాహన కల్పించడంలో కృతకృత్యులయ్యారని తెలిపారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఈ. నిఖిల ప్రియ మాట్లాడుతూ విద్యార్థులు చైతన్య ర్యాలీ కార్యక్రమాలను , అవగాహన సదస్సులను నిర్వహించి గ్రామీణులకు సామాజిక స్పృహ కల్పించారని తెలిపారు. ఇది విద్యార్థుల ఐక్యతకు,సమిష్టి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహణలో చొరవను , ఉత్సాహాన్ని చూపిన వాలంటీర్ల కు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బెస్ట్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ చెంద్రాయుడు, అధ్యాపకులు వరలక్ష్మి, రామకృష్ణ, డా. రమ్య జ్యోతి ,ప్రసన్న కుమార్, శాలిని , మురళీమోహన్, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయలసీమ నామకరణ దినోత్సవం ప్రకటించాలి

**ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** నవంబర్ 18వ తేదిని రాయలసీమ నామకరణ దీనోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికార పూర్వకంగా ప్రకటించాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్. తులసి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1928 నవంబర్ 18 వరకు రాయలసీమ ప్రాంతాన్ని దత్త మండలంగా పిలిచేవారన్నారు. ఈ ప్రాంతానికి ఈ పేరు నామోషీగా అనేక మంది భావించేవారన్నారు. 1928 నవంబర్ 18న నంద్యాలలో కోటిరెడ్డి అధ్యక్షతన ఆంధ్ర మహాసభ సమావేశం జరిగిందని, సర్వేపల్లి రాధాకృష్ణన్, ప్రకాశం పంతులు, అనిబెసెంట్ వంటి వారు హాజరయ్యారన్నారు. దత్త మండలం సానంలో రాయలసీమ గౌరవప్రదంగా, సమంజసంగా ఉంటుందని చిలుకూరి నారాయణ రావు ప్రతిపాదించారన్నారు. గాడిచర్ల హరిసర్వోత్తమ రావు దీన్ని బలపరిచారన్నారు. ఆంధ్ర మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిందన్నారు. ఆరోజు నుంచి రాయలసీమకు పేరు వచ్చిందని తులసిరెడ్డి వివరించారు. మోడీ, బాబు ప్రభుత్వాలకు రాయలసీమ పట్ల ఏమాత్రం ప్రేమ, చిత్తశుద్ధి ఉన్న ఆయా అంశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమ దినోత్సవంగా ప్రకటించాలని, శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టు రెండింటిలో ఒకదానిని రాయలసీమలో ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంతో పాటు రాయలసీమకు సంజీవిని లాంటి ప్రత్యేకహోదా, విభజన చట్టం సెక్షన్ 46, సబ్ సెక్షన్ 3 ప్రకారం రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో సమికృత ఉక్కు కర్మాగారం నిర్మించాలన్నారు. మన్నవరం విద్యుత్ పరికరాల ప్రాజెక్ట్ పునః ప్రారంభించాలని కోరారు. ఆగిపోయిన కడప, రాయచోటి, మదనపల్లి, బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే నిర్మాణ పనులు పునః ప్రారంభించేందుకు కృషి చేయాలని, కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూలు లేదా శ్రీశైలంలో ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టులైన తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ, అన్నమయ్య తదితర ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించి, త్వరితగతిన పూర్తి చేసి, పంట పొలాలకు నీరు అందించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమాలయ వసతి గృహంలో అన్నదానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఏపీఎస్ఆర్టీసీ కడప డిపో నందు మహిళ కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శారదా దేవి నారాయణ సేవలో భాగంగా హిమవర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రేమాలయ నిరాశ్రయుల నివాస వసతి గృహం నందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని తెలిపారు. ప్రేమాలయ వసతి గృహంలో అన్నదానం చేయడం తనకి ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గుండ్లకొండ విజయలక్ష్మి, ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్లకొండ రవి, పురుషోత్తం,వెంకట సురేష్ బాబు,రెడ్డి లక్ష్మణ్,దాత శారదా దేవి,ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

## 20న గుండె వైద్యులు రాక

**అందుబాటులోకి ఇసిజీ, 2డి ఇకో సేవలు**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఈనెల 20న గుండె సంబంధిత వైద్యుడు డా.ఎన్ శ్రావణ్ కుమార్ రెడ్డి వేంపల్లెకు రానున్నట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది వెల్లడించారు. కడప నగరంలోని వేదాంత హాస్పిటల్ కి చెందిన ప్రముఖ వైద్య నిపుణుడు గుండె సంబంధిత వ్యాధులపై వైద్య సేవలు అందించనున్నారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఇసిజీ, 2డి ఇకో తదితర సేవలు ఉన్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరింత సమాచారం కోసం బాషా హాస్పిటల్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

## రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించండి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలో ఉన్న రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలసపాడు ఉప మండలాధ్యక్షుడు బ్రాహ్మణపల్లి అన్నారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం బ్రాహ్మణపల్లి గ్రామం నుండి వచ్చిన రైతులతో ఆయన తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ మీ సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే సచివాలయంలోని తెలియ పరచాలని, తద్వారా మీ పనులు వెంటనే పరిష్కరింపబడతాయని, మీకై మీరు వస్తే ఇక్కడ జాప్యం జరుగుతుందని తెలిపారు. అనంతరం వారు భూముల సర్వే విషయమై చలానా కట్టి రసీదులు తీసుకున్నామని అన్నారు. సంబంధిత సర్వేర్ వచ్చేటప్పుడు ముందుగా తెలియపరిస్తే రైతులు ఇంటి వద్ద ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లుకు అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిన విద్యుత్ శాఖ అధికారులు

### సూర్య కథనానికి స్పందన




**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని సింగరాయపల్లె ప్రధాన రహదారిలో' మెయిన్ రోడ్డులో ప్రమాద భరితంగా చెట్ల తీగలకు విద్యుత్ వైర్లు పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు' అనే వార్త నేటి దినపత్రిక సూర్య లో ప్రచురించడం జరిగింది. వెంటనే విద్యుత్తు లైన్మెన్ దస్తగిరి స్పందించి ఇక్కడ ఉన్న పిచ్చి మొక్కలను విద్యుత్ వైర్ల నుండి తొలగించారు. దీంతో ప్రజలు సూర్య దినపత్రికకు విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అయ్యప్ప స్వామికి వైభవంగా అంబలం పూజ



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని శివాలపల్లి హరి జనవాడలో జమకల సుబ్బారాయుడు గురుస్వామి నివాసంలో సోమవారం అయ్యప్ప స్వామి అంబులం పూజ మహెూత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. మాలధారణ చేసిన స్వాములు భక్తిశ్రద్ధతో అరటి మొద్దులతో మండపాలను ఏర్పాటు చేసి పలు రకాల పువ్వులతో ప్రత్యేక్యంగా అలంకరిం చిన మండ పాలలో అయ్యప్ప స్వామి విగ్రహం,గణపతి, లక్ష్మీదేవి చిత్రపటా లకు పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు.ఈ సందర్భంగా ఇప్పెం టకు చెందిన అదిగాండ్ల వెంకట సుబ్బయ్య గురుస్వామి,కడపకు చెందిన సూర్య నారాయణ రెడ్డి,రామచంద్ర గురుస్వాములు అయ్యప్ప స్వామి 18 మెట్లను ప్రత్యేకంగా అలంకరించి అంబలం పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా గణపతి స్వామి,లక్ష్మీదేవి,అయ్యప్ప స్వామికి భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు.అనంతరం అయ్యప్ప స్వామ విగ్రహానికి పంచామృత అభిషేకం, పసుపు,కుంకుమ,చందన అభిషేకాలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమానికి అయ్యప్ప మాల ధరించిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామియే శరణమయ్యప్ప అంటూ స్వామిని వేడుకున్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ఆలకించిన భక్తి గీతాలతో ప్రాంగణమంతా భక్తి పరవశంతో మార్మోగింది.ఈ సందర్భంగా జమకల సుబ్బారాయుడు గురుస్వామి మాట్లాడుతూ కార్తీక మాసం పురస్కరించుకుని తన నివాసంలో అంబలం పూజ అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడంతో పాటు అయ్యప్ప స్వాములకు భక్తులకు భిక్ష ఏర్పాటు చేయడం తనకు దేవుని ఇచ్చిన వరమన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు భిక్షను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వల్లూరు శివయ్య గురుస్వామి,చెప్పలి మహేష్, రాటాల బాల,చంద్ర స్వామి,శివ స్వామి, సురేంద్ర, శివ కృష్ణ, ఓబులయ్య,శివశంకర్,భరత్ స్వాములు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు సంక్షేమ చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు




**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం 2007 మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సును సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఎస్.బాబా ఫక్రుద్దీన్ అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్ల ఏబుల్ ట్రాంజెండర్ అండ్ సీనియర్ సిటిజన్ వారి సహకారంతో సోమవారం కడప నగర శివారులో ఉన్న చౌడమ్మ వృద్ధాశ్రమం నందు తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం 2007 మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం రాజ్యాంగం ప్రకారం హామీ ఇవ్వబడిన, గుర్తించబడిన తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజెన్ల నిర్వహణ, సంక్షేమానికి చట్టబద్ధమైన రక్షణను అందిస్తున్నదని తెలిపారు. ఇది రాష్ట్రంలో 2008 నుండి అమల్లోకి వచ్చిందని తమిళనాడు తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజెన్ల నిర్వహణ మరియు సంక్షేమ నియమాలను కూడా రూపొందించి 31 12 2009 న నోటిఫై చేశారు. ఈ చట్టం కింద స్వీకరించిన పిటిషన్లను త్వరగా పరిష్కరించడానికి ప్రతి సబ్ డివిజన్లో రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయబడింది. ఇది వృద్ధులు మరియు తల్లిదండ్రుల పిల్లలు చట్టపరమైన వారసుల నుండి భరణం మొత్తాన్ని పొందేందుకు వీలుగా ఉంటుంది, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు నిర్వహణ అధికారులుగా మరియు సయోధ్య అధికారులుగా వ్యవహరిస్తారు, ట్రిబ్యునల్ ఆదేశాలకు వ్యతిరేకంగా అప్పిలను విచారించడానికి ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక అప్పిలేట్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయబడింది. సీనియర్ సిటిజన్ లేదా తల్లిదండ్రులు తమ సొంత సంపాదనతో లేదా తమ ఆస్తితో తమను తాము పోషించుకోలేని స్థితిలో ఉంటే పిల్లలు చట్టపరమైన వారసుల నుండి భరణం మొత్తాన్ని పొందడానికి చట్టంలోని సెక్షన్ 5 కింద దరఖాస్తు చేసుకునే హక్కు కలిగి ఉంటారు. ఈ చట్టం కింద నెలవారీ బత్యం కోసం దాఖలు చేసిన దరఖాస్తులు 90 రోజులలో పరిష్కరించాలి, పిల్లలు లేదా బంధువులు ట్రిబ్యునల్ ఆదేశాలను పాటించకపోతే, ట్రిబ్యునల్ జరిమానాలు విధించవచ్చు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ, ఖర్చుల కోసం ప్రతినెల బత్యం మొత్తం లేదా ఏదైనా శిక్ష విధించవచ్చు లేదా ఒక నెల వరకు లేదా చెల్లింపు జరిగే వరకు జైలు శిక్ష విధించవచ్చు, గరిష్ట నిరాహార భత్యం నెలకు రూ.10000/- మించకూడదు, విచారణ పెండింగ్లో ఉన్న సమయంలో ట్రిబ్యునల్ అటువంటి పిల్లలు లేదా బంధువులను సీనియర్ సిటిజన్ యొక్క తాత్కాలిక నిర్వహణ కోసం నెల వారి భత్యం అందించాలి ఆదేశించవచ్చు, సీనియర్ సిటిజెన్ల సంరక్షణ మరియు రక్షణ బాధ్యత కలిగిన వ్యక్తులు సీనియర్ సిటిజనులను విడిచి పెడితే అటువంటి వ్యక్తులకు మూడు నెలలు జైలు శిక్ష లేదా ఐదువేల వరకు జరిమానా లేదా రెండు విధించబడతాయి. అర్హులు తగిన సమాచారం కొరకు, సూచనలకు మరియు న్యాయ సేవల కై ప్రతి ఆర్డీవో ఆఫీసు నందు సంప్రదించగలరు. కడప జిల్లాలో మూడు ట్రిబ్యునల్స్ ఉన్నాయని అవి కడప ఆర్డీవో రాజంపేట ఆర్డీవో, జమ్మలమడుగు ఆర్డిఓ పరిధిలో జిల్లా కలెక్టర్ అధికారిక వివరిస్తారని తెలిపారు. అనంతరం పరిసర ప్రాంతాలను, వసతి గదులను, వంటశాలను పరిశీలించడం జరిగినది. సీనియర్ సిటిజనులకు అందుతున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చును వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్ల ఏబుల్ ట్రాంజెండర్ అండ్ సీనియర్ సిటిజన్ శ్రీ కృష్ణ కిషోర్, ప్రెసిడెంట్ దర్శిని సొసైటీ కడప గోవిందరెడ్డి, వికసిత ఫౌండేషన్ ప్రొద్దుటూరు ఫౌండర్ శూలం లక్ష్మీదేవి, చౌడమ్మ ఓల్డ్ ఏజ్ హెూమ్ ప్రతినిధులు ఇస్మాయిల్, ఎన్జీవోలు మరియు పారా లీగల్ వాలంటరీలు దొరబాబు, చిన్న గురయ్యా మరియు శ్రీనివాస్ రావు, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## రిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్-కడప నియామకాలకు ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్ విడుదల

**కడప రిమ్స్, మేజర్‌న్యూస్ :** కడప: మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపాల్ ఆఫీస్, ప్రభుత్వ వైద్య కళాశాల కడప వారు ప్రకటించిన ప్రకారం, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కడపలో కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో జరుగుతున్న నియామకాల కోసం ప్రొవిజినల్ మెరిట్ లిస్టు జిల్లా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో 17-11-2025 తేదీన ఉంచారు.అభ్యర్థులు మెరిట్ లిస్ట్‌ను పరిశీలించి తమ అభ్యంతరాలు ఆబ్జెక్షన్స్ మరియు గ్రీవెన్సులను 18-11-2025 నుండి 20-11-2025 వరకు మాత్రమే, పని దినాల్లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు, ప్రభుత్వ వైద్య కళాశాల కడప ఏడీఎం(ఈ) ప్రిన్సిపాల్ కార్యాలయం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో స్వయంగా సమర్పించవలసి ఉంటుంది.అభ్యంతరాలు మరియు గ్రీవెన్సులను పోస్ట్ ద్వారా పంపినట్లయితే స్వీకరించబడవు అని స్పష్టంగా తెలిపారు. అలాగే గడువు ముగిసిన తర్వాత అందిన అభ్యంతరాలు మరియు గ్రీవెన్సులు కూడా పరిగణలోకి తీసుకోబడవు అని ప్రిన్సిపాల్ ఆఫీస్ ప్రకటించింది.

## గవిమల్లేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకుని శ్రీగౌరిదేవి బలిజ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సోమవారం గవిమల్లేశ్వరస్వామి ఆలయంలో దుర్గాదేవి మల్లేశ్వరుడికీ కార్తీక సోమవారం ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. గవి మల్లేశ్వరుడు విభూతి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద ఎత్తున భక్తులు వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. బలిజ సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు కుళాయప్ప, కటిక చంద్ర, జగన్, హరి, నామా వెంకటేష్, సుబ్రమణ్యం, ఎడాల రామ, నిత్య, చెంద్రాయుడు, నరసయ్య, సుబ్బరాయుడు, మోహన్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలయాల వద్ద

# పటిష్ట భద్రతా చర్యలు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలోని ప్రముఖ ఆలయాల వద్ద కార్తీక మాసం చివరి సోమవారం నేపథ్యంలో జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకునే దేవాలయాలైన ఖాజీపేట పరిధిలోని నాగనాథేశ్వర స్వామి ఆలయం, వేంపల్లి పరిధిలోని గవి మల్లేశ్వరస్వామి ఆలయం, లింగాల పరిధిలోని కోనమల్లేశ్వర స్వామి ఆలయం, సింహాద్రిపురం పరిధిలోని భానుకోట శివాలయం, పులివెందుల పరిధిలోని మోట్నూతల పల్లి కోన గవేశ్వర స్వామి ఆలయం, ప్రొద్దుటూరు టూ టౌన్ పరిధిలోని శివాలయం, మైలవరం పరిధిలోని అగస్త్యేశ్వర స్వామి ఆలయం, పులివెందుల పరిధిలోని నామాలగుండు సిద్దేశ్వర స్వామి ఆలయం, జమ్మలమడుగు పరిధిలోని కన్నెతీర్థం ఆలయాల వద్ద ఎలాంటి ఘటనలకు తావు లేకుండా ఆలయ కమిటీ నిర్వాహకులతో మాట్లాడి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. క్యూ లైన్ లు సజావుగా సాగేలా మైక్ అనౌన్సుమెంట్ ద్వారా, మెగా ఫోన్స్ తో ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేసేలా ఏర్పాట్లు చేశారు. పటిష్టమైన బారికేడింగ్ ఉండేలా తగిన చర్యలు తీసుకున్నారు. ఇతర శాఖలైన దేవాదాయ, విద్యుత్, పంచాయతీ, పురపాలక అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోలీస్ అధికారులు విధులు నిర్వర్తించారు. ఆలయాల్లో సి.సి కెమెరాల ద్వారా నిఘా ఉంచారు. చైన్ స్నాచింగ్, జేబు దొంగతనాలు జరగకుండా క్రైమ్ పార్టీ బృందాలను రంగంలోకి దించారు. వేకువ ఝామున వెళ్లే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నైట్ బీట్లను, బ్లూ కోల్ట్స్, రక్షక్ బృందాలను అప్రమత్తం చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది సురక్షితంగా దర్శనం చేయించారు.